RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:137 WEDNESDAY ,OCTOBER 28 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :137 బుధవారం, అక్టోబర్ 28, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146



నవంబర్ 11న నిర్మల్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ.!

రేవంత్ రెడ్డి అసమర్థ పాలనపై ఉప్పెనలా కదలండి కేటీఆర్

పిలుపులిదేవుడు నీళ్లిచ్చినా పూజారి బటన్ నొక్కట్లేదు..

కేసీఆర్ తిరిగొస్తేనే తెలంగాణ గట్టెక్కుతుంది..!

బటన్ నొక్కకుండా రైతులకు ద్రోహం

రేవంత్ రెడ్డి 'రెన్యువల్ సీఎం'

కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

నవంబర్ 11న నిర్మల్‌లో భారీ బహిరంగ సభ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలన, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే తెలంగాణలో కృత్రిమ కరువు పరిస్థితులు నెలకొన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, రేవంత్ రెడ్డి తన వైఫల్యాలతో ప్రజల నెత్తిన రుద్దిన కరువని మండిపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలు, యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని ఎప్పుడు చేసుకుందామా అని ప్రజలు తహతహలాడుతున్నారన్నారు. "చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది.. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది" అంటూ కాంగ్రెస్ పాలనపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. మిగతా2లో

తెలంగాణకు పెట్టుబడులపై ఫోకస్..

గ్లోబల్ సమ్మిట్‌తో రేవంత్ సర్కార్ భారీ ప్లాన్!



తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ -2026ను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనుంది. ఇందులో భాగంగానే ఈ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ఈ సమ్మిట్‌కు 550కు పైగా దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు ఆహ్వానాలను అందించారు. అక్టోబరు 29వ తేదీన న్యూఢిల్లీలో గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్ జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. వివిధ దేశాల రాయబారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ మిగతా2లో



నగదు కొరత నిజమేనా?

డిజిటల్ చెల్లింపుల హోరులో కనిపించని నోట్లు..?

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఏటీఎంలు, బ్యాంకుల్లో నగదు లభ్యతపై ఆందోళనల వేళ తెరపైకి ప్లాస్టిక్ నోట్ల చర్చ డిజిటల్ చెల్లింపులు విస్తృతంగా పెరుగుతున్న ఈ కాలంలో, చేతిలో నగదు దొరకడం కష్టమవుతోందా అనే చర్చ తీవ్రరూపం దాల్చింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కొన్ని ఏటీఎంల వద్ద "నగదు అందుబాటులో లేదు" అనే సందేశాలు దర్శనమిస్తుండటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏటీఎంలలో డ్రా చేయడానికి నగదు లభించక బ్యాంకు శాఖలను ఆశ్రయిస్తే, అక్కడ కూడా నగదు లావాదేవీల కోసం ప్రజలు క్యూ లైన్లలో బారులు మిగతా2లో



సీఎం ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు

100 సీట్లే మా టార్గెట్ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..

ఉచిత విద్యుత్, ఉద్యోగాలు పొందిన లబ్ధిదారులంతా కాంగ్రెస్ వైపే ఉన్నారు

ప్రత్యేక ప్రతినిధి ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిలకడగా ముందుకు సాగుతోందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వంద శాసనసభ స్థానాలను గెలుచుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నిర్వహణ, అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని ఆయన వెల్లడించారు. మిగతా2లో

ఉస్మానియా ఆస్పత్రి ఎదుట

జూనియర్ డాక్టర్ల ధర్నా

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో జూనియర్ డాక్టర్లు భారీ ధర్నాకు దిగారు. ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేకపోవడం మరియు వైద్యాధికారుల అలసత్వం వల్ల ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జూడాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి పరిస్థితి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కన్నా అధ్వాన్నంగా తయారైందని డాక్టర్లు ఆవేదన మిగతా2లో



ఆకాశాన్నంటుతున్న కిరాణా ధరలు

దీపావళి వేళ సామాన్యుడి బడ్జెట్‌కు చిల్లు..!



'తెలంగాణ పత్రిక' ప్రత్యేక కథనం

వరంగల్: దీపావళి పండుగ వచ్చిందంటే ఇళ్లలో సందడి, పిండివంటలు ఉండాలి. కానీ, ఈసారి పండుగకు కిరాణా సరుకులు కొనాలంటేనే సామాన్యుడి జేబుకు చిల్లు పడుతోంది. వంటనూనె నుంచి ఉప్పు వరకు, పప్పుల నుంచి పంచదార, ఉల్లిగడ్డల వరకు అన్నింటి ధరలూ విపరీతంగా పెరగడంతో కుటుంబ బడ్జెట్ ఉక్కిరిబిక్కిరవుతోంది.

వంటింటి బడ్జెట్‌పై తీవ్ర భారం

రోజూ వాడే పల్లీ, సన్‌ఫ్లవర్, పామాయిల్ నూనెలు, అలాగే కందిపప్పు, పెసరపప్పు, మినపప్పు వంటి పప్పుధాన్యాల ధరలు ఆకాశాన్నంటాయి. పంచదార, బెల్లం, మసాలా దినుసుల ఖర్చులు కలిపితే నెలవారీ కిరాణా బిల్లు తడిసిమోపెడవుతోంది. మరోవైపు ఉల్లిగడ్డలు, టమాటాలు వంటి కూరగాయల ధరలు పేద, మధ్యతరగతి ప్రజలను 2లో

కేటీఆర్, హరీశ్ రావు

భ్రమల్లో ఉన్నారు



- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుస్తుందని మహేశ్ గౌడ్ ధీమా
- తెలంగాణలో బీజేపీ పని అయిపోయిందని వ్యాఖ్య
- ఆలోచన లేకుండా అప్పులు చేసి కేసీఆర్ రాష్ట్రాన్ని ముంచారని ఆరోపణ

2

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

బీజేపీ టికెట్ కోసం తీవ్ర పోటీ



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సమాయత్తమవుతోంది..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారించిన కమలం పార్టీ, ముందస్తు కసరత్తును వేగవంతం చేసింది. ఇప్పటికే పొలిటికల్ టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు రాష్ట్ర నాయకత్వానికి తమ దరఖాస్తులను అందజేశారు. ఓటర్ల నమోదు ప్రక్రియ ముమ్మరంగా సాగుతుండటంతో, ప్రధానంగా హైదరాబాద్ - మిగతా2లో



అర్ణబ్ తుపాను ప్రభావం:

పలు రైళ్లు రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే

తెలంగాణ పత్రిక : బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను ప్రభావంతో దక్షిణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. తుపాను కారణంగా ప్రయాణికుల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యగా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 27, 28 2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

తెలంగాణకు పెట్టుబడులపై ఫోకస్..

ఇందులో భాగంగానే ఈ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ఈ సమ్మిట్‌కు 550కు పైగా దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు ఆహ్వానాలను అందించారు. అక్టోబరు 29వ తేదీన న్యూఢిల్లీలో గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్ జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. వివిధ దేశాల రాయబారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించనున్నారు. తెలంగాణకు భారీ పెట్టుబడులే లక్ష్యంగా గ్లోబల్ సమ్మిట్‌ను రేవంత్ సర్కార్ నిర్వహించనుంది. ప్రధాన సమ్మిట్‌కు 1,500కు పైగా కంపెనీలు, సంస్థల ప్రతినిధులకు ఆహ్వానాలను అందించనున్నారు. ఇప్పటికే చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ రోడ్‌షోలు నిర్వహించిన విషయం తెలిసిందే. రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రక్షా ఎక్స్‌పోలో పాల్గొనేందుకు వందకు పైగా కంపెనీలు, సంస్థలకు ఆహ్వానాలను అందించనున్నారు. ఫ్యూచర్ సిటీలో 25 సెక్టార్లుగా ప్రధాన సమ్మిట్ వేదికను విభజించారు. ప్లీనరీలు, సెమినార్లు, చర్చలు, ఒప్పందాల కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ ప్రతినిధుల కోసం రవాణా, వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ప్రతినిధికి సమన్వయ బాధ్యతల కోసం సీనియర్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నారు. ఈ ఏర్పాట్లన్నీ నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు జారీ చేశారు. యువతకు విస్తృత ఉపాధి అవకాశాల కల్పనే ఈ సమ్మిట్ ప్రధాన లక్ష్యమని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు.

నవంబర్ 11న నిర్మల్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ.!

రేబటన్ నొక్కకుండా రైతులకు ద్రోహం:
"దేవుడు తెలంగాణ ప్రజల కోసం గోదావరి, కృష్ణా నదుల ద్వారా నీళ్లు పంపితే, మధ్యలో పూజారి రేవంత్ రెడ్డి అడ్డుపడి పంపుల బటన్ నొక్కకుండా నిలిపివేశారు. కాళేశ్వరం పంపులు ఆన్ చేస్తే ప్రాజెక్టుపై తాము చేసిన ఆరోపణలు తప్పని తేలిపోతాయనే భయంతోనే నీటిని సముద్రం పాలు చేస్తున్నారు. పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పోసుకునే దీనస్థితికి తెచ్చారు" అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

రేవంత్ రెడ్డి 'రెన్యువల్ సీఎం':
రైతుల కష్టాలను పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలకే ప్రాధాన్యం ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. "రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యువల్ సీఎం! ఢిల్లీకి వెళ్లి నెలకు ఒకసారి ఈఎంఐ కడితేనే ఆయన పదవి రెన్యువల్ అవుతుంది. ఇక్కడ రైతులకు రైతుబంధు పడకపోయినా, ఢిల్లీకి మాత్రం 'రాహుల్ బంధు' సమయానికి అందుతోంది" అని విమర్శించారు.

కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష:
తెలంగాణను ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడేయడానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని, ఆయన తిరిగొస్తేనే రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలోకి వెళ్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని, హామీల అమలుపై ప్రశ్నిస్తే "మూడు నెలల్లో పిల్లలు పుడతారా" అంటూ ముఖ్యమంత్రి మాట్లాడటం బాధ్యతారాహిత్యమని దుయ్యబట్టారు.

నవంబర్ 11న నిర్మల్‌లో భారీ బహిరంగ సభ:
ఈ సంక్షోభంపై ప్రజాక్షేత్రంలో పోరాడేందుకు, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నవంబర్ 11న నిర్మల్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు కేటీఆర్ అధికారికంగా ప్రకటించారు. ఈ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు, బాధ్యతలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు..

నగదు కొరత నిజమేనా? డిజిటల్ చెల్లింపుల హోరులో కనిపించని నోట్లు..?

తెల ఏటీఎంలలో డ్రా చేయడానికి నగదు లభించక బ్యాంకు శాఖలను ఆశ్రయిస్తే, అక్కడ కూడా నగదు లావాదేవీల కోసం ప్రజలు క్యూ లైన్లలో బారులు తీరుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని వార్తలు వస్తున్నాయి. మరోవైపు, కాగితపు నోట్ల స్థానంలో మన్నికైన 'ప్లాస్టిక్ నోట్లు' (పాలీమర్ కరెన్సీ) రానున్నాయనే వార్తలు కూడా ప్రస్తుతం ఆర్థిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాగితపు కరెన్సీ ముద్రణ ఖర్చును తగ్గించడంతోపాటు, నోట్లు త్వరగా చిరిగిపోకుండా ఉండేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) భవిష్యత్తులో ప్లాస్టిక్ నోట్లను చలామణిలోకి తీసుకువచ్చే అవకాశాలపై కసరత్తు చేస్తోందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కొన్ని దేశాల్లో విజయవంతమైన ఈ విధానాన్ని మన దేశంలోనూ అమలు చేసే దిశగా అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. డిజిటల్ చెల్లింపుల వాడకం విపరీతంగా పెరగడం, కరెన్సీ ముద్రణలో వస్తున్న మార్పులు ఏటీఎంల నిర్వహణపై ప్రభావం చూపుతున్నాయా అనే కోణంలో విశ్లేషకులు చర్చిస్తున్నారు. నాణేలు, చిన్న నోట్ల కొరతతో చిన్న వ్యాపారులు, కూరగాయల విక్రేతలు, డిజిటల్ చెల్లింపుల పరిజ్ఞానం లేని గ్రామీణులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలకు తగినట్లుగా ఏటీఎంలు, బ్యాంకు శాఖల్లో తగినంత నగదు అందుబాటులో ఉంచాలని, కరెన్సీ లభ్యతపై నెలకొన్న ఆందోళనలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు..!

సీఎం ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు...

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిలకడగా ముందుకు సాగుతోందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వంద శాసనసభ స్థానాలను గెలుచుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నిర్వహణ, అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని ఆయన వెల్లడించారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో విలేకరులతో నిర్వహించిన అనధికారిక ముఖాముఖి సంభాషణలో ఆయన పార్టీ భవిష్యత్తు ప్రణాళికలు మరియు ప్రస్తుత రాజకీయ అంశాలపై సవివరంగా మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకం లబ్ధిదారులు, కొత్తగా ఉద్యోగాలు పొందిన యువత మరియు వివిధ వర్గాల ప్రజలంతా తమ వైపే ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రత్యక్షంగా చేరడం వల్ల పార్టీ పట్ల ఆదరణ మరింత పెరిగిందని తెలిపారు.

ప్రతిపక్షాల విమర్శలపై ఘాటు స్పందన:
ఎల్‌నినో మరియు ఇతర పర్యావరణ పరిణామాలపై మాజీ మంత్రి హరీష్ రావు చేస్తున్న వ్యాఖ్యలను పీసీసీ అధ్యక్షుడు తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతిపక్ష నాయకులు వాస్తవాలను పక్కనబెట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీయలేరని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఆకాశాన్నంటుతున్న కిరాణా ధరలు..

దీపావళి పండుగ వచ్చిందంటే ఇళ్లలో సందడి, పిండివంటలు ఉండాలి. కానీ, ఈసారి పండుగకు కిరాణా సరుకులు కొనాలంటేనే సామాన్యుడి జేబుకు చిల్లు పడుతోంది. వంటనూనె నుంచి ఉప్పు వరకు, పప్పుల నుంచి పంచదార, ఉల్లిగడ్డల వరకు అన్నింటి ధరలూ విపరీతంగా పెరగడంతో కుటుంబ బడ్జెట్ ఉక్కిరిబిక్కిరవుతోంది.

వంటింటి బడ్జెట్‌పై తీవ్ర భారం
రోజూ వాడే పల్లీ, సన్‌ఫ్లవర్, పామాయిల్ నూనెలు, అలాగే కందిపప్పు, పెసరపప్పు, మినపప్పు వంటి పప్పుధాన్యాల ధరలు ఆకాశాన్నంటాయి. పంచదార, బెల్లం, మసాలా దినుసుల ఖర్చులు కలిపితే నెలవారీ కిరాణా బిల్లు తడిసిమోపెడవుతోంది. మరోవైపు ఉల్లిగడ్డలు, టమాటాలు వంటి కూరగాయల ధరలు పేద, మధ్యతరగతి ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

పండుగ పూట ఆర్థిక ఒత్తిడి
పరిమిత ఆదాయంతో ఇల్లు గడపడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో, పండుగ ఖర్చులు అదనపు భారంగా మారుతున్నాయి. గతంలోలా అన్ని సరుకులు ఒకేసారి కొనే పరిస్థితి లేక, అత్యవసరమైన వాటినే పరిమితంగా కొనుగోలు చేస్తున్నామని ప్రజలు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ కూలీలు, చిరుద్యోగులైతే ఇంటి అద్దెలు, పిల్లల చదువులు పోను మిగిలే సంపాదనతో ఈ ధరలను ఎలా భరించాలంటూ ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి
మార్కెట్‌లో నిత్యావసరాల ధరలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం తరఫున పప్పులు, నూనెలు రాయితీ ధరలపై అందించే మార్గాలను పరిశీలించాలి.

ముగింపు:
ఆదాయం పెరగకపోయినా ఖర్చులు మాత్రం విపరీతంగా పెరుగుతుండటంతో సామాన్యుడి మదిలో 'పండుగ పూట కూడా వంటింటి బడ్జెట్ గురించే ఆలోచించాలా?' అనే ఆవేదన వ్యక్తమవుతోంది. నిత్యావసరాలు అందుబాటు ధరల్లో లభించినప్పుడే దీపావళి వెలుగులు ప్రతి పేదవాడి ఇంట్లో నిజమైన ఆనందాన్ని నింపుతాయి...

ఉస్మానియా ఆస్పత్రి ఎదుట జూనియర్ డాక్టర్ల ధర్నా

ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో జూనియర్ డాక్టర్లు భారీ ధర్నాకు దిగారు. ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేకపోవడం మరియు వైద్యాధికారుల అలసత్వం వల్ల ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జూడాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి పరిస్థితి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (హెచ్‌ఎన్‌జ) కన్నా అధ్వాన్నంగా తయారైందని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆసుపత్రిలో మౌలిక వసతులు మెరుగుపరచాలని, రోగులకు తగిన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు..

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు బీజేపీ టికెట్ కోసం తీవ్ర పోటీ

ఓటర్ల నమోదు ప్రక్రియ ముమ్మరంగా సాగుతుండటంతో, ప్రధానంగా హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్‌నగర్ స్థానం నుంచి పోటీ చేసేందుకు నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. రాష్ట్రంలోని రెండు పట్టభద్రుల స్థానాల్లో విజయం సాధించి పట్టు నిలుపుకోవాలని బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. అందులో భాగంగా హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి సుమారు డజను మంది నాయకులు టికెట్ ఆశిస్తుండగా, వరంగల్ – ఖమ్మం – నల్గొండ స్థానం నుంచి ఐదుగురి వరకు పోటీ పడుతున్నారు. ఆశావాహులంతా తమకు అనుకూలంగా ఉన్న గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయించే పనిలో నిమగ్నమయ్యారు. హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్‌నగర్ స్థానానికి పోటీ పడుతున్న వారిలో ఐదారు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఎన్.వి.సుభాష్, డోకూరి పవన్ కుమార్, డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, మాజీ అధికార ప్రతినిధి సారంగుల అమర్‌నాథ్, ప్రకాశ్ రెడ్డి, గంగాపురం వెంకట్ రెడ్డి తదితరులు రేసులో ఉన్నారు. మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు మనవడు ఎన్.వి. సుభాష్ మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టారు. డోకూరి పవన్ కుమార్‌కు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ మద్దతు ఉందనే చర్చ పార్టీ వర్గాల్లో నడుస్తోంది. రంగారెడ్డి జిల్లాకు చెందిన మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవం ప్రాతిపదికన టికెట్ ఆశిస్తున్నారు. సారంగుల అమర్‌నాథ్ సోషల్ మీడియా ద్వారా ఓటర్ల నమోదు విధానంపై ప్రచారం చేస్తున్నారు. ఇక గంగాపురం వెంకట్ రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యదర్శి ప్రకాశ్ రెడ్డిలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆశీస్సులు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు వరంగల్ – ఖమ్మం – నల్గొండ స్థానానికి సైతం పోటీ పెరిగింది. ప్రారంభంలో పెద్దగా డిమాండ్ కనిపించకపోయినా, ప్రస్తుతం ఆశావాహుల సంఖ్య పెరిగింది. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, గతంలో పోటీ చేసిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డితో పాటు ఖమ్మం జిల్లాకు చెందిన పుల్లారావు యాదవ్ ఈ టికెట్‌ను ఆశిస్తున్న ప్రముఖులలో ఉన్నారు. టికెట్ వేటతో పాటు ఓటర్ నమోదు ప్రక్రియను ముమ్మరం చేయడంతో ఉమ్మడి జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది.

కేటీఆర్, హరీశ్ రావు భ్రమల్లో ఉన్నారు: మహేశ్ గౌడ్

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇంకా భ్రమల్లోనే జీవిస్తున్నారని, క్షేత్రస్థాయి వాస్తవాలను వారు గ్రహించడం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మేధావి అని చెప్పుకునే కేసీఆర్ ఎలాంటి ఆలోచన లేకుండా అప్పులు చేశారని మహేశ్ గౌడ్ విమర్శించారు. ఎల్ నినో ప్రభావం దేశవ్యాప్తంగా ఉంటే, దాని గురించి హరీశ్ రావు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, 90,000 ఉద్యోగాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు కాంగ్రెస్‌కే ఓటు వేస్తారని... క్షేత్రస్థాయిలో తమ పార్టీ బలంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని... దేశంలో ఎక్కడా లేనంతగా తమ పార్టీలో సమన్వయం ఉందని మహేశ్ గౌడ్ తెలిపారు. నవంబర్‌లో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఆ తర్వాత తమ ప్రత్యక్ష లక్ష్యం ఎన్నికలేనని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని, ఆ పార్టీ పని అయిపోయిందని జోస్యం చెప్పారు. ప్రస్తుతం ఉన్న 8 ఎంపీ సీట్లలో రెండు కూడా గెలవడం కష్టమేనని.. మరోవైపు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలవరని అన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 40 శాతం సీట్లు తమకే వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అర్ణబ్ తుపాను ప్రభావం:

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను ప్రభావంతో దక్షిణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. తుపాను కారణంగా ప్రయాణికుల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యగా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది.అక్టోబర్ 27, 28 పలు రైలు సర్వీసులను పూర్తిగా రద్దు చేయగా, ఓ రైలును పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు రద్దయిన రైళ్ల జాబితాను కూడా విడుదల చేసింది. తుపాను తీరం వైపు సమీపిస్తున్న కొద్దీ బలమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రైల్వే ట్రాక్‌లపై నీరు నిలిచిపోవడం, సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక సమస్యలు తలెత్తడం వంటి ప్రమాదాలను నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు వివరించారు. ముఖ్యంగా సికింద్రాబాద్, హైదరాబాద్, లింగంపల్లి వంటి ప్రధాన స్టేషన్ల నుంచి కోస్తాంధ్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వైపు వెళ్లే సర్వీసులపై ఈ ప్రభావం పడింది. ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు తప్పనిసరిగా రైలు నడిచేది లేనిది నిర్ధారించుకోవాలని, రైల్వే అధికారిక వెబ్‌సైట్ లేదా చీజూ యాప్ ద్వారా తమ రైలు స్టేటస్‌ను తెలుసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేసింది.

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాలి







-ఎఫ్ పీఓ, సీహెచ్ సీలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి
-వరి సాగు వద్దు.. ప్రత్యామ్నాయ పంటలు వేయాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-బోయినపల్లి మండలం విలాసాగర్ లో కేత్ బచావో అభియాన్, రైతు నేస్తం కార్యక్రమానికి హాజరు

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో కేతు బచావో అభియాన్, రైతు నేస్తం కార్యక్రమాలు సీ హెచ్ సీ, ఎఫ్ పీఓ, ఎస్ హెచ్ జీ మహిళలు, రైతులకు మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా సీ హెచ్ సీ కస్టమ్ హైరింగ్ సెంటర్స్ , ఎఫ్ పీ ఓ ఫార్మర్స్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ వ్యవసాయ యాంత్రీకరణ, దరఖాస్తు, వినియోగం, సూపర్ ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, డైరెక్టర్ గోపి వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన కల్పించామని, దీంతో రాష్ట్రంలో 35 శాతం పప్పు ధాన్యాలు, 20 శాతం నూనె గింజల సాగు, భారీగా కూరగాయల సాగు పెరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సూపర్ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రైతులు వరి సాగు చేయవద్దని సూచించారు. రిజర్వాయర్లలోని నీటిని తాగు నీటికి, జీవాల కోసం వినియోగించాలని తెలిపారు. భూగర్భ జలాలు గత ఏడాది తో పోలిస్తే 2.27 మీటర్ల లోతులోకి పడిపోయాయని తెలిపారు. ఒక ఎకరంలో వరి సాగు చేస్తే దాదాపు 35 నుంచి 40 లక్షల లీటర్ల నీరు అవసరమని వెల్లడించారు. విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పొడి, ఎండ వాతావరణంతో రాను రాను రాను భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని వివరించారు. బోయినపల్లి మండల రైతులు సాగులో ఆదర్శంగా నిలుస్తున్నారని, గత సీజన్లో ప్రత్యామ్నాయ పంటల సాగులో ముందున్నారని అభినందించారు. ఆయిల్ ఫామ్ సాగుపై మండలంలో సమావేశం నిర్వహించగా చాలామంది ముందుకు వచ్చారని ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు, అలాగే ఫ్యాక్టరీ సందర్శనకు వెళ్లి వచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుత సూపర్ ఎల్ నినో ప్రభావంతో ఈ యాసంగి సీజన్లో రైతులు నువ్వులు, పొద్దు తిరుగుడు, వేరుశనగ, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు ఆయిల్ ఫామ్ చేయాలని పిలుపు నిచ్చారు. డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు వాడి నీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ కు టన్ను ధర ప్రస్తుతం 23 వేల 641 ఉందని వెల్లడించారు. అలాగే జిల్లాకు దగ్గర్లోనే సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వివరించారు. ఆయిల్ ఫామ్ ఉత్పత్తులు సేకరించే కేంద్రం మండలంలోనే ఉందని గుర్తు చేశారు.రైతులు, ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని, వీబీ జీ రామ్ జీ కింద జల సంరక్షణ పనులు ముమ్మరంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జలసిరిలో భాగంగా ఇంకుడు గుంతలు, బోర్వెల్ రీచార్జ్ గుంతలు, మ్యాజిక్ సోక్ పిట్ పనులు చేయించాలని సూచించారు. దీంతో రానున్న కాలంలో వర్షం నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలు వృద్ధి చెందేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ షరీఫోద్దీన్, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్, సర్పంచ్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై మహిళలు అప్రమత్తంగా ఉండాలి

– ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధిపై మహిళలు అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ ఎస్సీ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జై శ్రీమన్నారాయణ ట్రస్ట్ భవనంలో మంగళవారం మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్యాన్సర్ పై సరైన అవగాహన లేక చాలామంది మహిళలు వ్యాధి బారిన పడుతున్నారని, ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నయం చేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలోని ఎంఎన్జె ఆంకాలజీ సంస్థ వైద్యులు ఉచితంగా పరీక్షలు చేస్తున్నారని, కార్పొరేట్






ఆసుపత్రుల ప్రమేయం లేదని స్పష్టం చేశారు.అంకిత్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మానకొండూరు తర్వాత ఇల్లంతకుంటలో శిబిరం ఏర్పాటు చేశామని, అన్ని మండలాల్లో నిర్వహిస్తామని తెలిపారు.ఈ శిబిరంలో డాక్టర్ సంధ్య, డాక్టర్ తేజస్విని, డాక్టర్ వినీలయ్, డాక్టర్ రేవతి తదితరులు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమట రెడ్డి భాస్కర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ ఊట్కూరు వెంకట రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతగిరి సాహిత్య, వినయ్, సర్పంచ్ మామిడి రాజు , ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ, వార్డు సభ్యులు, అంతరి శ్రీకాంత్ , కార్తీక్ , వంశీ, ఇల్లంతకుంట మాజీ యువజన సంఘాల అధ్యక్షుడు ఉప్పల అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

-విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన..
డయల్ 100 సేవల ప్రత్యక్ష అనుభవం

పెద్దవంగర అక్టోబర్ 27: తెలంగాణ పత్రిక

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పెద్దవంగర పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ పెద్దవంగర పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, రిసెప్షన్ విధులు, స్టేషన్ ఇన్‌చార్జి బాధ్యతలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ విధులు, వీఎచ్ఎఫ్ సెట్ వినియోగంపై పోలీసులు వివరించారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు పోలీస్ శాఖ అందించే డయల్ 100 సేవలను ప్రత్యక్షంగా పరిచయం చేయడంతో పాటు, ఆన్‌లైన్ సీసీటీఎన్ఎస్ వ్యవస్థ పనితీరును వివరించారు. పోలీస్ శాఖ ప్రజలకు అందించే సేవలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర, అత్యవసర పరిస్థితుల్లో స్పందించాల్సిన తీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ వ్యవస్థపై చిన్నారులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.





పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

-అమరవీరుల త్యాగాలకు గౌరవంగా చట్టపరిధిలో నడుచుకోవాలి: ఎస్పీ నరసింహ ఐపీఎస్
-సూర్యాపేటలో పోలీసు అమరవీరుల సంస్మరణ బైక్ ర్యాలీ
-ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న పట్టణ ప్రజలు, యువత

సూర్యాపేట , అక్టోబరు 27, తెలంగాణ పత్రిక:

పోలీసు అమరవీరులు ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఖమ్మం చౌరస్తా వద్ద బైక్ ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి పీఎస్ఆర్ సెంటర్, కల్నల్ సంతోష్‌బాబు చౌరస్తా, కోర్టు చౌరస్తా మీదుగా ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పౌరులు, యువత ఉత్సాహంగా పాల్గొని పోలీసు అమర వీరులకు సంఘీభావం తెలిపారు.

అమరవీరులకు ఘన నివాళి

ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది, పట్టణ పౌరులు కలిసి “జై జవాన్.. జై కిసాన్.. జై పోలీస్” అంటూ నినాదాలు చేశారు. పోలీసు అమరవీరుల ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. దేశం కోసం, ప్రజల భద్రత కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం పోరాడిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన గౌరవం ఇవ్వాలంటే ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ, చట్టపరిధిలో నడుచుకోవాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, పోలీసు అమరవీరుల స్ఫూర్తితో పోలీసులు నిరంతరం ప్రజల కు సేవలందిస్తారని తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో ప్రజలు, యువత భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజ లు, యువత పాల్గొన్నారు.



భూముల రీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



రుద్రంగి లో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియ పరిశీలన

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 27: జిల్లాలో రుద్రంగి మండలం భూముల రీ సర్వే ప్రక్రియ ఇలాంటి పొరపాట్లు లేకుండా, పారదర్శకంగా చేపట్టాలని, రైతులు భూముల రీ సర్వే ప్రక్రియకు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు.రుద్రంగి మండల కేంద్రంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను మంగళవారం అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. భూముల రీ సర్వే ప్రక్రియలో ప్రతి సర్వే నంబర్ కు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలు పక్కాగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సర్వే చేయబోయే భూములకు సంబంధించిన రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, వారి సమక్షంలో రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని సూచించారు. సర్వే పై ఎలాంటి అపోహలు వద్దని, సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని తెలిపారు. పరిశీలనలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ పుష్పలత, తదితరులు ఉన్నారు.

కారు-ఆటో ని ఢీకొట్టడంతో మహిళ మృతి




మాడుగులపల్లి//నల్గొండ//అక్టోబర్ 27:(తెలంగాణ పత్రిక):-

మాడుగుల పల్లి మండలంలో కొత్తగూడెం సమీపంలో కారు ఆటోను ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందిన ఘటన అదంకి నార్కెట్పల్లి రహదారి పై చోటు చేసుకుంది చేస్తుంది పూర్తి వివరాల్లోకి వెళ్ళగా గుంటూరు జిల్లాకు చెందిన కుంభ వెంకటేశ్వర్లు భార్య కోటేశ్వరి హైదరాబాద్ నుండి ఆటో నెంబర్ ఽ+ 13 ఽ 9080 వాళ్ళ ఊరికి బయలుదేరి వస్తూ ఉండగా మార్గమధ్యంలో కొత్తగూడెం శివారులో విడిది హోటల్ సమీపానికి వచ్చేసరికి వెనక నుండి వస్తున్నటువంటి కారు హోండా ూూూ 16 ఱఽ 8088 నీ నడుపుతున్న హర్షవర్ధన్ హైదరాబాద్ కి చెందిన వ్యక్తి అజాగ్రత్తగా అతివేగంతో ఆటో ని గుద్దగా అందులో ఉన్నటువంటి కోటేశ్వరికి దెబ్బలు తల పైన ప్రకటముక్కలకు బలంగా తగలగా ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స చేస్తున్న క్రమంలో ఆమె చనిపోవడం జరిగింది ఆటో నడుపుతున్న కుంభ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ యాదవ్ తెలిపారు.

ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ ఆందోళన

-జిల్లా అధ్యక్షుడు యూ రమేష్ కుమార్



వికారాబాద్ జిల్లా (అక్టోబర్) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీ కుటుంబంపై, ఆయన తండ్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. మంగళవారం అనంతగిరి జిల్లా వికారాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ఖర్గే వ్యాఖ్యలను ఖండించారు. ప్రధానమంత్రి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీజేపీ మండల అధ్యక్షులు పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా నిర్వహించిన ఈ ఆందోళనలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

కేశంపేట బీజేపీ బలోపేతమే లక్ష్యం

-ఎంపీ డీకే అరుణను కలిసిన నూతన మండల అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

కేశంపేట మండలంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని నూతన బీజేపీ మండల అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు పాలమూరు ఎంపీ డీకే అరుణను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. మండల అధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించడంలో సహకరించిన ఎంపీ డీకే అరుణకు ఈ సందర్భంగా పాలాది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, పార్టీ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండలంలోని గ్రామాల్లో పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యతనిస్తూ, అందరి సహకారంతో రంగారెడ్డి జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు. నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పాలాది శ్రీనివాస్‌కు ఎంపీ డీకే అరుణ శుభాకాంక్షలు తెలిపారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శివరాం



ఇల్లంతకుంట అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ స్టేడియంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కమిటీని నియమించారు.రాష్ట్ర అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి టి.కృష్ణారెడ్డి, కోశాధికారి షేక్ జమీల్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా శివరాం, ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అజీం, కోశాధికారిగా ఎండి నవాబ్ లను నియమిస్తూ అఫిలియేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి.. కోడే రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 27



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు కోడె రమేష్ డిమాండ్ చేశారు మండలంలోని పలు గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమై 10 నుంచి 15 రోజులు గడుస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంపై కోడే రమేష్ ఆం దోళన వ్యక్తం చేశారు. రైతులు పండి ంచిన వరి ధాన్యాన్ని విక్రయించుకు నేందుకు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని, ధాన్యం చేతికి వస్తున్న సమయంలో కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో జాప్యం జరిగితే రైతులు తమ ధాన్యాన్ని నిల్వ చేసుకోవడంలో ఇబ్బందులు పడటంతో పాటు, ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల శ్రమకు తగిన గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని కోరారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మండలంలోని అన్ని గ్రామాల్లో అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల నుంచి ధాన్యం సేకరణను ప్రారంభించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు

బాలలపై లైంగిక నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి





- సురక్షిత్ బచ్పన్ అభియాన్ బాలలపై లైంగిక నేరాల నిరోధానికి పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం
- పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- సిరిసిల్ల మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. సృజన

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:

బాలలపై లైంగిక నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సిరిసిల్ల మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి.కె.సృజన అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ కుసుమ రామయ్య బాలుర పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు.పి.నీరజ సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా "సురక్షిత్ బచ్పన్ అభియాన్" పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాల స్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోక్సో చట్టం ప్రకారం, పిల్లలపై లైంగిక వేధింపులు లేదా అనుచిత ప్రవర్తనకు సంబంధించిన సంఘటనలు జరిగినప్పుడు వాటిని నిర్భయంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, బాధిత పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ సహాయం అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. పిల్లలపై లైంగిక నేరాలు జరిగినప్పుడు వాటిని దాచిపెట్టకుండా, చట్టప్రకారం సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, బాధిత పిల్లల వ్యక్తిగత వివరాల గోప్యతను కాపాడుతూ వారికి మానసిక ధైర్యం, భరోసా కల్పించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఎల్. మోతిలాల్, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు పెంట శ్రీనివాస్, ఆడెపు వేణు, కళ్యాణి, కుంట శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం

-పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలి
-మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):-



రాబోయే హైదరాబాద్--మహబూబ్ నగర్-రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు,ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఇబ్రహీంపట్నంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవాలని, పార్టీ విధానాలు, గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతం చేయాలని అన్నారు.పార్టీ శ్రేణుల ఐక్యత, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ స్వామి గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి,దండెం రామ్ రెడ్డి,ఇబ్రహీంపట్నం కౌన్సిలర్లు, సర్పంచులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అర్నబ్ తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి ప్రజల ప్రాణరక్షణే ప్రథమ ప్రాధాన్యత

-జిల్లా కలెక్టర్ అంకిత్.
-రానున్న 36 గంటలు కీలకం.. భారీ వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టాలి
-లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న గ్రామాలపై నిరంతర పర్యవేక్షణ ప్రమాదకర మార్గాల్లో రాకపోకలు నిలిపివేయాలి.
-అన్ని శాఖల అధికారులు హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలి
- కంట్రోల్ రూమ్‌లు, సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 27



జిల్లాలో అర్నబ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజల ప్రాణరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మంగళవారం తుఫాన్ ప్రభావం, వాతావరణ పరిస్థితులు, చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై భద్రాచలం సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం ఉదయం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రానున్న 36 గంటలు అత్యంత కీలకమని కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు తమ తమ ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రాణనష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న గ్రామాలు, వాగులు, వంకలు, కాల్వలు, ప్రమాదకర కల్వర్టులు, పాత వంతెనల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలు రాకపోకలు సాగించకుండా ముందస్తుగా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదకర మార్గాల్లో రాకపోకలను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. చెరువులు, సాగునీటి ప్రాజెక్టులు, నదీ పరివాహక ప్రాంతాల్లో నీటిమట్టాలు, వరద ప్రవాహాన్ని నిరంతరం పరిశీలించాలని, ఇంద్రావతి, తాలిపేరు పరివాహక ప్రాంతాల్లో పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైల్వే మార్గాల్లో ప్రమాదాలు తలెత్తకుండా సంబంధిత రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలని, రహదారులపై చెట్లు కూలిన పక్షంలో వెంటనే తొలగించేందుకు అవసరమైన సిబ్బంది, పరికరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని, అత్యవసర సంప్రదింపు నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఛాతకొండలో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని, భద్రాచలంలో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని సహాయక చర్యల కోసం సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 22 మంది సభ్యులతో కూడిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందం అందుబాటులో ఉందని, ఎన్‌డీఆర్ఎఫ్ బృందం కూడా చేరుకున్న నేపథ్యంలో అవసరాన్ని బట్టి వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యాసంస్థలు, వసతి గృహాల్లో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల తీవ్రతను బట్టి విద్యార్థుల భద్రతకు అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలని, వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రానున్న రెండు, మూడు రోజుల్లో ప్రసవాలు జరిగే అవకాశం ఉన్న గర్భిణులను గుర్తించి, అవసరమైన వారిని ముందుగానే సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలకు 108 వాహనాలను సిద్ధంగా ఉంచడంతో పాటు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లోకి ప్రజల రాకపోకలను నియంత్రించాలని, గనుల ప్రాంతాలు, భారీ వాహనాల రాకపోకలు, చేపల వేట, పడవ ప్రయాణాలు, నదులు, వాగుల్లో ఈత వంటి ప్రమాదకర కార్యకలాపాలపై పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన ఆంక్షలు విధించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పుడు వెంటనే పునరుద్ధరించేందుకు కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం ప్రాంతాల్లో విద్యుత్ శాఖ కంట్రోల్ రూమ్‌లను అప్రమత్తంగా ఉంచాలని, మరమ్మతులకు అవసరమైన సిబ్బంది, సామగ్రిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల్లో తుఫాన్ హెచ్చరికలు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దండోరా ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. విపత్తు నిర్వహణ నిబంధనలను పాటిస్తూ ప్రజల భద్రతకు భంగం కలిగించే చర్యలను నిరోధించాలని స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సహాయం అందించేందుకు సంబంధిత అధికారులు, కంట్రోల్ రూమ్‌లు అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. భారీ వర్షాలు, వరదలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు ఫైర్ ఆఫీసర్ క్రాంతి 87126 99523, కొత్తగూడెం ఆర్డీవో డి. మధు 93929 19715, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ 93929 19716, కొత్తగూడెం ఐడీఓసీ కంట్రోల్ రూమ్ 93929 19743 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, అధికారులు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. తుఫాన్ పరిస్థితుల్లో ఏ శాఖ కూడా నిర్లక్ష్యం వహించరాదని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ముందస్తు చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని సూచించారు.

సర్దార్‌నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కాలే యాదయ్య భరోసా

-గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు హామీ.. మార్కెట్ యార్డు, గ్రామంలో నాలుగు హైమాక్స్ లైట్ల ఏర్పాటు

-సర్దార్‌నగర్--కక్లూర్, కేశారం బీటీ రోడ్డు నిర్మాణానికి నిధుల సహకారం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య హామీ ఇచ్చారు. మంగళవారం సర్దార్‌నగర్ గ్రామంలో పర్యటించిన ఆయన వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని సందర్శించి, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వెలుగులు నింపేందుకు హైమాక్స్ లైట్లు

గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. సర్దార్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రెండు హైమాక్స్ లైట్లు, గ్రామంలో మరో రెండు హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో మార్కెట్ యార్డుతో పాటు గ్రామంలోనూ రాత్రివేళల్లో వెలుతురు సౌకర్యం మెరుగుపడే అవకాశం ఉంది.

బీటీ రోడ్డు నిర్మాణానికి భరోసా

సర్దార్‌నగర్--కక్లూర్, కేశారం బీటీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, తన నిధుల నుంచి రోడ్డు నిర్మాణానికి సహకారం



అందిస్తానని ఎమ్మెల్యే కాలే యాదయ్య హామీ ఇచ్చారు. రహదారి సౌకర్యం మెరుగుపడితే గ్రామ ప్రజల రాకపోకలకు, రోజువారీ అవసరాలకు ప్రయోజనం చేకూరుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులకు సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు హామీలు ఇవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మామిడి కీర్తి హరీశ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి విజయ సింహా, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, మార్కెట్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

31న కొత్త గూడెం లో జరిగే తెలంగాణ ప్రజాప్రంట్ 17వ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

-తెలంగాణ ఆస్తిత్వంలో

-పై మరల ప్రారంభమైన కోస్తాంధ్ర అధిపత్యాన్ని వ్యతిరేకించండి

పాలకుర్తి అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక):

మంగళవారం రోజు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద తెలంగాణ ప్రజాప్రంట్ జనగాం జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 31న కొత్త గూడెం లో జరుగు తెలంగాణ ప్రజాప్రంట్ 17వ ఆవిర్భావ సభ ను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పాకాల వెంకన్న జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి కడమంచి యాకస్వామి (సంతోష్)మాట్లాడుతూ దశబ్దాలుగా పోరాడి ఎంతోమంది అమరుల త్యాగా లతో సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్రం నేడు మళ్ళీ అదే కోస్తాంధ్ర దోపిడీ భూస్వామ్య పెట్టుబడి దారుల ఆధిపత్యంలోకి వెళుతున్నది తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి 13 సంవత్సరాలు గడుస్తున్నా ఏ డిమాండ్ల తో అయితే రాష్ట్రాన్ని సాధించుకున్నామో దానికి భిన్నంగా ఇక్కడ వున్న పాలకులు తమ దోపిడీ



విధానంలో భాగంగానే ఇక్కడి వనరులను పెట్టుబడి దారుల చేతిలో పెడుతున్నారు ఇప్పటికే తెలంగాణ లో వేలాది ఎకరాల భూమి రియల్ ఎస్టేట్ పేరున పరిశ్రమల పేరున ఇక్కడ ఉన్న వనరులు భూస్వామ్య రాజకీయ నాయకుల చేతిలోకి వెళ్లిపోయాయని అన్నా రు. మిగులు బడ్జెట్ తో వున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత బి ఆర్ ఎస్ కేసీఆర్ అప్పుల తెలంగాణ గా మారుస్తే ఇప్పుడు అధికారం లో వున్నా కాంగ్రెస్ అంతకు మించిన అప్పులోకి నెట్టి ప్రజలపై బారాన్ని మోపిం దని అన్నారు విద్య వైద్య రంగంపూర్తిగా ప్రజలకు అందడం లేదని యువతకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్లన యువత వలస కార్మికులుగా తయారవుతున్నారు మొత్తం వ్యవస్థ ఆధాని, అంబాని చేతుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి అందుకే ప్రజలారా ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఈ నెల 31న కొత్త గూడెం లో జరుగుతున్న తెలంగాణ ప్రజాప్రంట్ 17వ ఆవిర్భావ సభను విద్యార్థులు, మేధావులు, కార్మికులు వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజాప్రంట్ జనగాం జిల్లా కమిటీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు మారబోయిన కొమురయ్య, లోక నాదం, ఎలాబోయిన సుధాకర్, కట్ల యాదగిరి పాల్గొన్నారు

పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

-సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సమగ్ర పర్యవేక్షణకు ప్రాధాన్యం

-ఉచిత మందులు, అత్యవసర వైద్య సేవలు, పారిశుధ్యంపై నిరంతర పర్యవేక్షణ

-రోగుల సంరక్షణే ప్రధాన ధ్యేయం: సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్

సూర్యాపేట, తెలంగాణ పత్రిక:

పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన చికిత్స అందేలా చూడటమే లక్ష్యంగా సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సమగ్ర పరిపాలన, పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. వైద్య సేవల నాణ్యత, సిబ్బంది పనితీరు, మందుల లభ్యత, వైద్య పరికరాల నిర్వహణ, పారిశుధ్యం వంటి అంశాలపై నిరంతరం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

వైద్య సేవలపై నిరంతర పర్యవేక్షణ

ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ), ఇన్‌పేషెంట్ వార్డులు, అత్యవసర చికిత్స విభాగం, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్ల పనితీరును క్రమం తప్పకుండా పరిశీలించడం ద్వారా రోగులకు అందుతున్న సేవల నాణ్యతను మెరుగుపర చవచ్చు. వైద్యులు, ప్రొఫెసర్లు, హౌస్ సర్జన్లు, నర్సింగ్, పారామెడికల్, పారిశుధ్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించేలా పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు.

ఉచిత మందులు.. ఆధునిక వైద్య పరికరాలు

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు అవసరమైన మందులు, శస్త్రచికిత్సకు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉండేలా చూడటం కీలకమని తెలిపారు. ఎక్స్‌రే, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, డయాలసిస్, వెంటిలేటర్ వంటి వైద్య పరికరాలు సక్రమంగా పనిచేసేలా నిర్వహణ చేపట్టాలని, సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే మరమ్మతులు చేయించాలని వివరించారు. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ ఆరోగ్య పథకాల ద్వారా అర్హులైన రోగులకు నిబంధనల ప్రకారం చికిత్స అందేలా పర్యవేక్షించడం కూడా ఆసుపత్రి నిర్వహణలో ముఖ్యమైన బాధ్యతగా పేర్కొన్నారు.

వైద్య విద్యార్థులకు మెరుగైన శిక్షణ

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బోధనాసుపత్రిగా సేవలందించే నేపథ్యంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, వైద్య బోధనా సిబ్బందితో సమన్వయం చేసుకోవడం అవసరమని తెలిపారు. ఎంబీబీఎస్, పీజీ వైద్య విద్యార్థులకు క్లినికల్ శిక్షణ సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని, జాతీయ వైద్య కమిషన్ నిబంధనలకు అనుగుణంగా వైద్య సదుపాయాలు, పడకలు, బోధనా సిబ్బంది తదితర అంశాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

డెంగ్యూ, కోవిడ్, స్వైన్‌ఫ్లూ వంటి అంటువ్యాధులు ప్రబలినప్పుడు అవసరమైన ఐసోలేషన్ వార్డులు, ఆక్సిజన్ సరఫరా, వైద్య బృందాలను సిద్ధం చేయడం



ముఖ్యం. భారీ రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో అత్యవసర చికిత్స విభాగాన్ని అప్రమత్తం చేసి బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పారిశుధ్యం, ఆహార నాణ్యతకు ప్రాధాన్యం

ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను కాపాడటం, బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం నిర్వహించడం ద్వారా ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఇన్‌పేషెంట్ రోగులకు అందించే పౌష్టికాహారం, పాలు నాణ్యంగా ఉండేలా పర్యవేక్షించడం అవసరమన్నారు.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడం, రోగుల పట్ల నిర్లక్ష్యం, ఇతర సమస్యలపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన నిధులు, అదనపు సిబ్బంది, భవనాలు, వైద్య సదుపాయాల కల్పన కోసం జిల్లా కలెక్టర్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకోవడం ముఖ్యమని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా, ప్రతి రోగికి గౌరవప్రదమైన వైద్య సేవలు అందేలా పరిపాలన, పర్యవేక్షణ కొనసాగాలని సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.

అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే చల్లా ఆదేశాలతో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



ఆత్మకూరు, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు ముమ్మరం చేశారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరుతూ, ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపని రవిందర్, క్లస్టర్ ఇన్‌చార్జిలు బత్తిని వంశీగౌడ్, మందపెల్లి మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ సర్పంచులు సావురే రాజేశ్వరరావు, రేవూరి భగవాన్‌రెడ్డి, ఎండీ అంకుస్, మందల తిరుపతిరెడ్డి, పర్శ రవీందర్, నత్తి కర్ణాకర్, కొగిలా రవీందర్, వెలిదే కోటయ్య, కక్కెర్ల అరవింద్, తోట జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

యువత కాంగ్రెస్‌కు సైనికుల్లా పనిచేయాలి

- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్

- గ్రామాల్లో నూతన కమిటీల నియామకం



ఆత్మకూరు, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత సైనికుల్లా పనిచేయాలని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకుల సమక్షంలో నూతన గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు యువత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేవూరి జలంధర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు పర్వతగిరి మహేశ్వరి రాజు, పీఏసీఎస్ చైర్మన్ ఎగితే లింగయ్య, మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్, గఫూర్, మౌలా, రాజేందర్, రమేష్, మార్కా రజనీకర్ ,గ్రామ అధ్యక్షులు తాళ్ల కిరణ్, అర్షం కుమారస్వామి, ఎలగొండ లింగమూర్తి, మంగ రాజు, సీనియర్ నాయకుడు పరికరాల వాసు, డైరెక్టర్లు వెల్దే వెంకటేశ్వర్లు, రవి, ఉడత మహేందర్, రాజేందర్, కరీం తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్ష



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 27

కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురికి న్యాయస్థానం రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన టేకులపల్లి మండలం వెంకట్య తండాకు చెందిన జార్పుల రమేష్ , సులానగర్‌కు చెందిన గుగులోతు రమేష్ , రాంపూర్‌కు చెందిన గుగులోతు సాయి కుమార్ లపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులను విచారించిన కొత్తగూడెం రెండో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం ముగ్గురు నిందితులకు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల భద్రత దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

శ్రీగాధ అంగన్వాడి సెంటర్ లో 10 మినిట్స్ ప్రోగ్రాం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 27



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట సెక్టార్ పరిధిలోని శ్రీగాద అంగన్వాడి సెంటర్ లో మంగళవారం రోజున 10 మినిట్స్ ప్రోగ్రామ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క ఎత్తు బరువు లను చూశారు పోషణ లోపం ఉన్న పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల తోపాటు పౌష్టి కాహారం గురించి తల్లులకు అవగాహన కల్పించారు 6 నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి హనుమంతు నాయక్ ఎంపిడిఓ రాజేందర్ సర్పంచ్ వేముల విజయలక్ష్మి మహేందర్ ఏసి డిపిఓ ఉమారాణి సూపర్వైజర్ స్వరూప, సెక్రటరీ దయాకర్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపా ధ్యాయురాలు దేవిక ఉపాధ్యాయులు సతీష్ ఏఎన్ఎం అనసూయ అంగన్వాడి టీచర్స్ వనజ,ప్రణీత,ఆశా వర్కర్ రాజ్యలక్ష్మి, తల్లులు గర్భవతులు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

పీ ఆర్ టీ యూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా జమాండ్ల అశోక్

– నల్లగొండ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక

ఆత్మకూరు: అక్టోబర్ 27, (తెలంగాణ పత్రిక):



మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు జమాండ్ల అశోక్ పీ ఆర్ టీ యూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల నల్లగొండ జిల్లాలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన ఎన్నిక జరిగింది. ప్రస్తుతం ఆయన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. 2002 నుంచి సంఘంలో క్రియాశీలంగా పనిచేస్తూ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో వివిధ బాధ్యతలు నిర్వర్తించిన అశోక్ ఉపాధ్యాయుల సమస్యల పరి ష్కారానికి కృషి చేశారు. తన ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడు సుంకరి భిక్షం గౌడ్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు అమరం.. సేవలు చిరస్మరణీయం

-పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్‌లో బైక్ ర్యాలీ

-ప్రజల రక్షణే లక్ష్యంగా విధులు నిర్వహించాలి: ఎస్ఐ చలికంటి నరేష్

సూర్యాపేట , అక్టోబరు 27, తెలంగాణ పత్రిక:



ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మర ణీయమని హుజూర్‌నగర్ ఎస్ఐ చలికంటి నరేష్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి ఇందిరా చౌక్ వరకు సాగిన ఈ ర్యాలీలో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజల భద్రత కోసం అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ, విధి నిర్వహణలో పోలీసులకు ఉన్న నిబద్ధతను చాటిచెప్పారు. ర్యాలీ పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎస్ఐ చలికంటి నరేష్ మాట్లాడుతూ.. సమాజంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచే యకుండా అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ, వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని ఎస్ఐ నరేష్ అన్నారు. పోలీస్ అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌నినో సంసిద్ధతపై అవగాహన.. మెగా పశువైద్య శిబిరం

-72 పశువులకు వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ

సూర్యాపేట అక్టోబరు 27, తెలంగాణ పత్రిక:





ఎల్‌నినో ప్రభావంతో పశువుల పెంపకంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, పశువుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చిలుకూరులో మెగా పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ మాంస పరిశోధన సంస్థ సంచాలకులు డా. ఎస్.బి. బార్బుద్దే, సూర్యాపేట జిల్లా పశువైద్యాధికారి డా. బి. శ్రీనివాసరావు, చిలుకూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి కొల్లు పుల్లమ్మ నాగయ్య ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 72 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పశువుల ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, వ్యాధుల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డా. బసవరెడ్డి, సహాయ సంచాలకులు డా. పెంటయ్య, డా. రూపకుమార్‌తో పాటు డా. శ్రీనివాసరెడ్డి, డా. మధు, డా. సురేష్, పశువైద్య సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు. సుమారు 70 మంది రైతులు శిబిరానికి హాజరై పశువుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పొందారు. రైతులకు పశుసంవర్ధక రంగంలో అవసరమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఇలాంటి శిబిరాలు ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

566 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమికి పట్టా నెంబర్ వేసి రిజిస్టేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

-పాలకుర్తిలో కోట్ల విలువైన ప్రభుత్వ భూముల పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి

-ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాహిసిల్దార్ కు వినతి పత్రం అందజేత

పాలకుర్తి, అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక):



పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వ భూమి 566 సర్వే నెంబర్ గల దాన్నికి ఆ భూమి పక్కనే ఉన్న కొంతమంది 568 పట్టా నెంబర్లను వేసి విక్రయాలు జరిపి రిజిస్ట్రేషన్లు చేసిన వారిపై రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పాలకుర్తి మండల శాఖ అధ్యక్షులు ఎడవెల్లి సోమచందర్ మాదిగ అన్నారు. మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమచందర్ మాదిగ ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తాహిసిల్దార్ దేవా నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సోమచందర్ మాదిగ మాట్లాడుతూ కొంతమంది నకిలీ పత్రాలు చూపించి గ్రామపంచాయతీలో పర్మిషన్లు తీసుకుని ఇంటి నిర్మాణాలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు, ఆ భూములు తాహిసిల్దార్ కార్యాలయానికి కూత పెట్టు దూరంలో ఉన్నాయి.ఆప్రభుత్వ భూముల విలువ సుమారు కోట్లలోనే ఉంటుందన్నారు.రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు ప్రభుత్వ భూములు లేవని గతంలో రెవెన్యూ అధికారులు అధికారులు నివేదికలు ఇచ్చేవారు. సర్వే నెంబర్లు 566/4లో 29 ఎకరాల 21 గుంటల భూమి ఉంది,566 సర్వే నెంబర్ లో సుమారు 70ఎకరాల భూమి ఉంది అందులో 40 ఎకరాల భూమి పంపి ణీ చేసినట్లు ప్రభుత్వ రికార్డులో చూపుతుంది ఒక ఎకరాకు సుమారు రూ,4 కోట్ల 40 లక్షల విలువ పలుకుతుంది,గతంలో ప్రభుత్వం భూమి లేని రైతులకు ఇచ్చిన పట్టా సర్టిఫికెట్ ల ఆధారంగా కాకుండా ఖాళీగా ఉన్న భూమిని కూడా ఒక్కొక్కరు 5 నుండి 6 ఎకరాల చొప్పున పాసుబుక్కులు చేసుకున్నారు.వాటిని పూర్తిస్థాయిలో పరిశీలి స్తే కొన్ని ఎకరాల భూమి ప్రభుత్వాం స్వాధీనం చేసుకుని ఆ భూమిని భూమి లేని నిరుపేదలకు పంచవచ్చని, అంతే కాకుండా ప్రభుత్వ కార్యాల యాలు నిర్మాణం కోసం ఉపయోగ పడుతుంది, మండల కేంద్రంలో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను కపాడడంలో మండల అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ భూములపై దృష్టి సారించి ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు, భూమి లేని వారికి పంచేందుకు ఈ భూములను స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వారిపై పాలకుర్తి మండల రెవెన్యూ అధికారులు చట్ట పరమైన చర్యలు చేపట్టకుంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు చేపడతామన్నా రు. ఈ కార్యక్రమంలో గడ్డం వరుణ్ బాబు, జలగం అనిల్, పసులాది అశోక్ తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి అని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

మొగుళ్ళపల్లి:అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక)





మొగుళ్ళపల్లి మండలంలోని కోర్కిశాల, బద్దంపల్లి గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) సత్యనారాయణ రావు భూమి పూజ నిర్వహించి, పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు స్వాగతం పలకగా, ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. “గ్రామాల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి” సంపూర్ణంగా సాధ్యపడుతుందని ఆయన ఉద్ఘాటించారు. పల్లెలు ప్రగతి పథంలో నడిస్తేనే రాష్ట్ర ం ఆర్థికంగా, సామాజికంగా ముందుకు వెళ్తుందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామాలకు సైతం పట్టణాలకు దీటుగా మౌలిక వసతులు కల్పిస్తున్నదని వివరించారు.

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి

?రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఎమ్మెల్యే సత్యనారాయణ పంచాయతీ భవనాల పరిపాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రతీ గ్రామానికి శాశ్వత ప్రాతిపదికన మోడరన్ గ్రామ పంచాయతీ భవనాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంలో శాశ్వతం గా విద్యుత్ సమస్య పరిష్కారం కోసం గ్రామస్తులు ఎమ్మెల్యే కీ నూతన 33/11 ఖఎ సబ్ స్టేషన్ కీ వినతి పత్రం ఇచ్చారు. ఈ విషయం పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబందించిన అధికారులతో మాట్లడి ప్రతిపదనలు సిద్ధం చేయమని ఆదేశించారు. నూతన గ్రామ పంచాయతీ భవనం మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అల్లే విజయ– సాంబయ్య,మండల అధికారులు, ఎంపీడీఓ, ఎస్సై ,గ్రామ పాలక వర్గం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఫీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల సీనియర్ నాయకులు మరియు తక్కళ్లపెల్లి రాజు, కమలాపురం విజేందర్,బండారి ఓదెలు,అప్పం తిరుపతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యామిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో పసికందుల మృతి ఘటన ఏమైంది

-ఇద్దరు శిశువుల మృతిపై చర్యలు ఎక్కడ?

-ముడుపుల ఆరోపణలపై విచారణ జరపాలి!

-అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో అనుమానాలు

సమగ్ర విచారణకు డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిలా అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని యామిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇద్దరు పసికందులు మృతి చెందిన ఘటనపై ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే శిశువులు మృతి చెందారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, ఈ ఘటనపై అధికారులు ఎందుకు సమగ్ర విచారణ చేపట్టడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనకు సంబ ంధించి మధ్యవర్తులు ముడుపులు తీసుకుని వ్యవహారాన్ని మరుగున పడేశారనే ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలకు సంబం ధించి అధికారిక నిర్ధారణ కావాల్సి ఉంది. సంబంధిత అధికారులకు విషయం తెలిసినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అధికా రుల వ్యవహారశైలిపై కూడా ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

శిశువుల మృతిపై నిజాలు నిగ్గు తేల్చాలి

పసికందుల మృతి వంటి తీవ్రమైన ఘటనల్లో వాస్తవా లు వెలుగులోకి రావడం అత్యంత అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మృతికి గల కార ణాలు, ఆసుపత్రిలో అందించిన వైద్య సేవలు, చికిత్స లో ఏమైనా నిర్లక్ష్యం జరిగిందా అనే అంశాలపై వైద్య నిపుణులతో విచారణ జరిపించాలని కోరుతు న్నారు. అలాగే, ఈ ఘటనను మరుగున పడేసేం దుకు ఎవరైనా ప్రయత్నించారా? ముడుపుల ఆరోపణల్లో వాస్తవ మెంత? అధికారుల నిర్లక్ష్యం ఏమైనా ఉందా? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్, డీఎంహెచ్‌వో స్పందించాలి

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి, సంబం ధిత రికార్డులను పరిశీలించి నిష్పక్షపాత విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని, విచారణ ఫలితాలను ప్రజలకు వెల్లడిం చాలని డిమాండ్ చేస్తున్నారు. ఇద్దరు పసికందుల మృతి ఘటనపై నిజాలు వెలుగులోకి తీసుకురావాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చారకొండలో మాంసం విక్రయాలపై పర్యవేక్షణ ఏదీ

-మేక మాంసం పేరుతో గొర్రె మాంసం విక్రయిస్తున్నారనే ఆరోపణలు

తెలంగాణ పత్రిక చారకొండ, అక్టోబర్ 27:

మండల కేంద్రంలో మాంసం విక్రయాల తీరుపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాంసం దుకాణాల్లో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా? విక్రయిస్తున్న మాంసానికి పశువైద్యుల పరీక్షలు నిర్వహిస్తున్నారా? నిబంధనల ప్రకారం మాంసం విక్రయాలు జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.స్థానికుల ఆరోపణల ప్రకారం, కొన్ని మాంసం దుకాణాల్లో సరైన పరిశుభ్రత లేకుండానే మాంసాన్ని బహిరంగంగా ఇనుప హుక్కులకు వేలాడదీసి విక్రయిస్తున్నారు. దుమ్ము, ధూళి మధ్య మాంసం విక్రయాలు జరుగుతుండటంతో ప్రజారోగ్యంపై ఆందోళన నెలకొంది. అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి నాణ్యతను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు, మేక మాంసం పేరుతో గొర్రె మాంసాన్ని విక్రయిస్తూ వినియోగదారులను



మోసం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మేక మాంసానికి మార్కెట్‌లో అధిక ధర ఉండటంతో కొందరు వ్యాపారులు గొర్రె మాంసాన్ని మేక మాంసంగా నమ్మించి కిలోకు రూ.800 నుంచి రూ.900 వరకు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది. నాణ్యత లేని లేదా అపరిశుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ చేసిన మాంసం విక్రయాలు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మాంసం దుకాణాల్లో పరిశుభ్రత, మాంసం నాణ్యత, పశువైద్య తనిఖీలు, అవసరమైన అనుమతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.ఇప్పటికైనా పశుసంవర్ధక శాఖ, గ్రామపంచాయతీ అధికారులు సమన్వయంతో మాంసం దుకాణాలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వినియోగదారులకు నాణ్యమైన మాంసం అందేలా చర్యలు చేపట్టి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

-రైతులకు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు నష్టపరిహారం చెల్లించాలి

-సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అమర్లపూడి రాము డిమాండ్

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 27,

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అమర్లపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు పంట నష్టపరిహారం అందించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం దమ్మపేట మండల కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమర్లపూడి రాము మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరువు పరిస్థితులను గుర్తించి కరువు ప్రకటన చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహాయం కోరాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో సాధారణంతో పోలిస్తే సుమారు 30 నుంచి 50 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, దీంతో వరి, పత్తి, కంది తదితర పంటలు దెబ్బతిన్నా





యని నాయకులు పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల కోసం రైతులు పెట్టిన పెట్టుబడులు వృథా అవుతున్నాయని తెలిపారు. పంట చేతికి రాకపోవడంతో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను ఎలా తీర్చాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

ప్రభుత్వం తక్షణమే చేపట్టాల్సిన చర్యలు

కరువు ప్రకటన: వర్షాభావ పరిస్థితులు, పంట నష్టాలను పరిగణనలోకి తీసుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి. పంట నష్టపరిహారం: వరి పంటకు ఎకరాకు రూ.30 వేల చొప్పున, పత్తి, కంది తదితర వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలి. రైతుల రుణాల రద్దు: పంట నష్టాల కారణంగా అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్న రైతుల పంట రుణాలను రద్దు చేసి, తదుపరి సాగు కోసం కొత్త రుణాలు మంజూరు చేయాలి. ఉచిత విత్తనాలు, ఎరువులు: కరువు పరిస్థితులను తట్టుకునే ఆరుతడి పంటల సాగుకు రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలి. పశుగ్రాసం సరఫరా: వర్షాభావం వల్ల పశువులకు మేత కొరత ఏర్పడకుండా ఉచిత పశుగ్రాసాన్ని అందుబాటులోకి తీసుకురావాలి. పంట నష్టాల అంచనా: క్షేత్రస్థాయిలో సమగ్రంగా పంట నష్టాలను అంచనా వేసి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలి. వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతాంగాన్ని కరువు పరిస్థితుల నుంచి కాపాడటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు. పంట నష్టాలపై ప్రకటనలకే పరిమితం కాకుండా తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, లేనిపక్షంలో రైతుల కు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ, మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, అఖిల భారత ఐక్య రైతు సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్షుడు పండూరి వీరబాబు, కుంజ కాంతారావు, తామ రాముడు, కేసరి వెంకటేష్, తెల్లం నాగేష్, పద్దం లక్ష్మయ్య, కురసం నగేష్, కురసం సీతారాములు, తాటి శ్రీను, ఇంటికి చిన్న నాగులు, ఇంటికి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.-- అమర్లపూడి రాము

ఉపాధి కూలీలకు వేధింపులు..
బెల్ట్‌షాప్ మద్యం కొనకుంటే పనికి నిరాకరణ!

-ఆచార్యులగూడెం ఫీల్డ్ అసిస్టెంట్‌పై గ్రామస్థుల ఆరోపణలు

-64 మెట్లు దిగి.. కాలువ దాటి వస్తున్నా కనికరం లేదని ఆవేదన

-మహిళా కూలీలపై దుర్భాషలు, హాజరు నమోదులో అక్రమాలంటూ ఫిర్యాదులు

-విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.. లేదంటే ఆందోళన తప్పదు

సూర్యాపేట ,అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం ఆచార్యులగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారశైలిపై పలు ఆరోపణలు ఉన్నాయని గ్రామ స్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి పనులకు హాజరయ్యే కూలీలను వేధిస్తున్నారని, మహిళా కూలీల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తు న్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలో అక్రమ ంగా బెల్ట్‌షాప్ నిర్వహిస్తూ, అక్కడ మద్యం కొనుగోలు చేయని కూలీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతు న్నారని పేర్కొంటు న్నారు.

64 మెట్లు దిగి.. కాలువ దాటి పనులకు..

గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు ప్రతి రోజూ 64 మెట్లు ఎక్కి, దిగడంతో పాటు కాలువ దాటి పనుల ప్రదేశానికి చేరుకోవాల్సి వస్తోందని గ్రామస్థులు తెలిపారు. కరువు పరిస్థితుల్లో కుటుంబ పోషణ కోసం కష్టపడి పనులకు వస్తున్న పేద కూలీల పట్ల అధికారులు కనీసం మానవత్వంతో వ్యవహరిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

హాజరు నమోదులో ఇబ్బందులు?

కూలీలు ఉదయం పనులకు వచ్చినప్పటికీ ఆన్‌లైన్ సమస్యల పేరుతో హాజరు నమోదు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఒక రోజు తెల్లవారుజామున 5 గంటలకే రావాలని చెప్పి, మరో రోజు ఆలస్యంగా వచ్చినట్లు పేర్కొంటూ కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబ ంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరుతున్నారు.

మహిళా కూలీల పట్ల దురుసు ప్రవర్తన!

పని ప్రదేశంలో మహిళా కూలీలను సైతం దుర్భాషలాడుతున్నారని, ప్రభుత్వ నిబంధనలకు మించి పనులు చేయిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. తమకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రశ్నిస్తే, మరు సటి రోజు నుంచి పనులకు రానివ్వబోమంటూ బెదిరి స్తున్నారని పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పనులపై ఆధారపడే పేద కుటుంబాలను ఇలా ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అంటున్నారు.

కొలతలు, జాబ్ కార్డులపై ఆరోపణలు

పనుల కొలతల నమోదు పుస్తకంలో తప్పుడు వివరాలు నమోదు చేస్తున్నారని, పనులకు హాజరుకాని కొం దరికి జాబ్ కార్డులు మంజూరు చేయించి కమిషన్లు వసూలు చేస్తున్నారని ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఆరోపణలు చేస్తున్నారు. ఇటీవల నిర్వహించిన గ్రామసభలో ఈ అంశాలపై చర్చ జరిగినప్పటికీ, ఉన్నతాధికారుల దృష్టికి పూర్తిస్థాయిలో తీసుకెళ్లలేదని గ్రామస్థులు ఆరో పిస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత రికార్డులను పరిశీలించి సమగ్ర విచారణ



చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

నిష్పక్షపాత విచారణ చేపట్టాలి

ఉపాధి హామీ పనులపై ఆధారపడుతున్న పేద కూలీలకు న్యాయం చేయాలని ఆచార్యులగూడెం గ్రామస్థ లు కోరుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌పై వచ్చిన ఆరో పణలపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి, తప్పులు నిర్ధారణ అయితే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ కాలనీ సమీపంలో బెల్ట్‌షాప్ నిర్వహణపై కూడా సంబంధిత అధికారులు, ఎక్సైజ్ శాఖ విచారణ చేపట్టాలని కోరు తున్నారు. సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

బోసి పాఠశాలలో ఫోక్సో చట్టం పై అవగాహన

-పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలి:జె ఎఫ్ సి ఎం:శ్రీ వెంకటరమణ సుహాస్



తానూర్:27అక్టోబర్(తెలంగాణ పత్రిక)

పోక్సో చట్టం పైన అవగాహన పెంచుకోవాలని బైంసా జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ వెంకటరమణ సుహాస్ విద్యార్థులకు సుచించారు. మంగళవారం మండలం లోని బోసి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోక్సో చట్టం ప్రకారం పిల్లలపైన లైంగిక వేధింపులకు పాల్పడితే కట్టిన శిక్షలు ఉంటాయని 18 నేను లోపు వయసుగల పిల్లలపైన వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే భయపడకుండా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అలాగే ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, బాలల భద్రత కు ప్రాధాన్యామివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షేక్ జుబేర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోత్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో పోలీసు అమరవీరులకు ఘన నివాళి

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 27





ఓదెల: మండలంలోని పోత్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు కొద్దిసేపు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం పోలీసులు అందిస్తున్న సేవలు ఎనలేనివని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ పోత్కపల్లి పోలీస్ లు రాజేందర్ అశోక ప్రశాంత్ తో పాటు విద్యార్థు లు పాల్గొన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కల్వకుర్తి అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన సొల్లు నడిమింటి జంగమ్మ నిన్న రాత్రి మృతి చెందారు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సహాయం అందజేశారు. ఇట్టి విషయాన్ని చంద్రదన లిగ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ సుధాకర్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వారి కుటుంబానికి 3000/- రూపాయాలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు అలాగే ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి, 2000 మొత్తం 5000రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ సుధాకర్ ,మాజీ సర్పంచ్ లు బేగరి రాములు,గంజి శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు బండెల సుధాకర్ రెడ్డి, దీ=నా పార్టీ గ్రామ అధ్యక్షుడు మొక్తాల జంగయ్య గౌడ్,సొల్లు మల్లయ్య,ఆవుల బాలకిష్టయ్య,సొల్లు మల్లేష్,సొల్లు కృష్ణయ్య,సొల్లు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

దమ్మపేటలో ఐదు అంగన్‌వాడీ భవనాలు నిర్మించాలి

-ఎమ్మెల్యే, సర్పంచ్ చొరవ తీసుకోవాలి

-సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుడు పండూరి వీరబాబు

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 27



దమ్మపేట: దమ్మపేట మేజరు గ్రామ పంచాయతీ పరిధిలో ఐదు అంగన్‌వాడీ భవనాలను నిర్మించే ందుకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, గ్రామ సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుడు పండూరి వీరబాబు కోరారు. గతంలో స్థానిక ఎన్నికల సందర్భంగా ఐదు అంగన్‌వాడీ భవనాలు మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే ఇప్పటివరకు భవనాల నిర్మాణం చేపట్టకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దమ్మపేట పరిధిలోని నెమలిపేట, తూర్పుగోదావరి కాలనీ, కొత్తపేట, మల్లారం కాలనీ, అర్పణ కాలనీల్లో ఐదు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యేతో మాట్లాడి భవనాల మంజూరుకు కృషి చేయాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను సంబంధిత అధికారులు పరిశీలించి, భవన నిర్మాణాలకు అనువైన స్థలాలను గుర్తించి కేటాయించాలని సూచించారు. చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి అంగన్‌వాడీ భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని పండూరి వీరబాబు కోరారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి కారంగుల శ్రీనివాస్

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 27



ఓదెల మండలంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు బీజేపీ నాయకుల డిమాండ్ మండలంలోని పలు గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమై 10 నుంచి 15 రోజులు గడుస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంపై బీజేపీ మండల అధ్యక్షులు మాజీ ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని, ధాన్యం చేతికి వస్తున్న సమయంలో కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో జాప్యం జరిగితే రైతులు తమ ధాన్యాన్ని నిల్వ చేసుకోవడంలో ఇబ్బందులు పడటంతో పాటు, ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల శ్రమకు తగిన గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని కోరారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మండలంలోని అన్ని గ్రామాల్లో అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల నుంచి ధాన్యం సేకరణను ప్రారంభించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు. డిమాండ్ చేశారు.

టిప్పర్ బ్యాటరీల దొంగ అరెస్ట్

- రూ.20 వేల విలువైన రెండు బ్యాటరీలు స్వాధీనం

- సిఐ బాబు లాల్



ఆత్మకూరు, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

గూడెప్పాడ్ జంక్షన్‌లో టిప్పర్ వాహనం నుంచి బ్యాటరీలు దొంగిలించిన నిందితుడిని ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఆత్మకూరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్‌లోని కాశీబుగ్గకు చెందిన పస్తం ఐలుకుమార్ (35) గత జూలైలో గూడేపాడ్ హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద రెగొండ మండలానికి చెందిన మేకల భాస్కర్‌రెడ్డికి చెందిన టిప్పర్ నుంచి రెండు బ్యాటరీలను దొంగిలించాడు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి, సుమారు రూ.20 వేల విలువైన బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని మంగళవారం పరకాల కోర్టులో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్యలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ కరణ్, మహిళా కానిస్టేబుల్ ప్రవళిక, హోంగార్డు రామన్న పాల్గొన్నారు.

పోలీసుల అమరవీరుల సేవలు చిరస్మరణీయం





-ముధోల్ లో పోలీసుల బైక్ ర్యాలీ

-భైంసా ఏఎస్పీ పత్తిపాక సాయి కిరణ్

ముధోల్: 27అక్టోబర్(తెలంగాణ పత్రిక)

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పిం చిన పోలీసు అమరవీరుల సేవల ను గుర్తు చేసుకుంటూ,వారి త్యాగా లు చిరస్మరణీయమని భైంసా ఏఎ స్పీ పత్తిపాక సాయి కిరణ్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్ర మైన ముధోల్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సం దర్భంగా పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ముధోల్ లోని ప్రధాన విధు ల గుండా బైక్ ర్యాలీ నిర్వహించా రు.అంతకుముందు ఏఎస్పీ మా ట్లాడుతూ అమరవీరుల త్యాగాల పట్ల అవగాహన కల్పించారు. దేశ భద్రత,ప్రజల రక్షణ కోసం పోలీసు లు చేస్తున్న సేవలను కొనియాడా రు. శాంతిభద్రతల పరిరక్షణలో పో లీసుల నిరంతరంగా విధులు నిర్వ హిస్తున్న పేర్కొన్నారు.పోలీస్ అమ రవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, సమాజంలో శాం తి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముధోల్,బాసర సీఐ లు రవీందర్ నాయక్, దీపక్, ముధో ల్,లోకేశ్వరం ఎస్సైలు బిట్ల పెర్సిస్, ప్రదీప్,వీడిసీ అధ్యక్షులు విట్టల్, స్థానిక సర్పంచ్ ఏజాజ్జోదిన్,విట్టోలి, అష్ట సర్పంచ్ లు కాలేవార్ దిగంబ ర్, రావుల శ్రీనివాస్,నాయకులు కోరి పోతన్న, ఇమ్రాన్ ఖాన్,సమీఉ ల్లాఖాన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.





గ్రామాల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి అని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

మొగుళ్ళపల్లి:అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక)



మొగుళ్ళపల్లి మండలంలోని కోర్కిశాల, బద్దంపల్లి గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) సత్యనారాయణ రావు భూమి పూజ నిర్వహించి, పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు స్వాగతం పలకగా, ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. “గ్రామాల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి” సంపూర్ణంగా సాధ్యపడుతుందని ఆయన ఉద్ఘాటించారు. పల్లెలు ప్రగతి పథంలో నడిస్తేనే రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా ముందుకు వెళుందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామాలకు సైతం పట్టణాలకు దీటుగా మౌలిక వసతులు కల్పిస్తున్నదని వివరించారు.

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఎమ్మెల్యే సత్యనారాయణ పంచాయతీ భవనాల పరిపాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రతీ గ్రామానికి శాశ్వత ప్రాతిపదికన మోడరన్ గ్రామ పంచాయతీ భవనాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. కోర్కిశాల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అల్లే విజయ- సాంబయ్య,మండల అధికారులు, ఎంఎ డీఓ, ఎస్సై,గ్రామ పాలక వర్గం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఫీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల సీనియర్ నాయకులు మరియు తక్కళ్లపెల్లి రాజు, కమలాపురం విజేందర్,బండారి ఓదెలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆశీస్సులు తీసుకున్న శీనన్న



-రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

-వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

-భక్తులతో కిటకిటలాడిన లింగన్నపేట

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజున రథ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

ఉదయం 4 గంటల నుండి పురవీధులలో స్వామివారి ఊరేగింపు...

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన స్వామివారిని ఉదయం నాలుగు గంటల సమయం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి



రథాన్ని పురవీధుల గుండా ఊరేగించారు. స్వామివారు గ్రామ వీధుల్లో విహరిస్తుండగా భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

రథోత్సవంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్...

రథోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం వేద పండితులు రాధాకృష్ణ ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు

9 రోజులపాటు బ్రహ్మోత్సవాలు..



తొమ్మిది రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో వివిధ దుకాణాలు ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున జాతర వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించు కున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హమీద్ ఆలయ కమిటీ చైర్మన్ పాపారావు ఆలయ కమిటీ సభ్యులు మండలంలోని వివిధ హోదాల నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

వి బి జి రామ్ జి పనులను సందర్శించిన ఎంపీడీవో

ధర్మసాగర్, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

ధర్మసాగర్ మండలంలోని కేశవ నగర్ గ్రామంలో జరుగుతున్న వి బి జి రామ్ జి ఉపాధి హామీ పనులను మండల ఎంపీడీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పలు అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేశవ నగర్ గ్రామ సర్పంచ్ గంగారపు జయ రాజేందర్, ఉపసర్పంచ్ గోరంట్ల సదన్ రాజు, పంచాయతీ కార్యదర్శి, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల బస్ స్టేషన్‌ను సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

-ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

-బస్ స్టేషన్‌లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జగిత్యాల, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని బస్ స్టేషన్‌ను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించి ప్రయాణికుల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్‌లో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రయాణికులకు నిరంతరం నీటి సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కళాశాల విద్యార్థులు నిత్యం హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే ప్రయాణికుల సౌకర్యార్థం కోరుట్ల నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. భక్తుల సౌకర్యార్థం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి కోరుట్ల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోరుట్ల ఆర్టీసీ డిపోలో పాత బస్సులు ఎక్కువగా ఉన్నాయని ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించేందుకు మంచి కండిషన్‌లో ఉన్న బస్సులను డిపోకు కేటాయించాలని కోరారు. కోరుట్ల నుంచి నిజామాబాద్ కరీంనగర్ వంటి ప్రధాన పట్టణాలకు ప్రయాణించే ప్రజలకు అనుకూలంగా బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకురావాలని అవసరమైన రూట్లలో బస్సుల సంఖ్య పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచి విద్యార్థులు ఉద్యోగులు భక్తులు నిత్యం ప్రయాణించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ప్రగతి నగర్ జెడ్పీ పాఠశాల ఆటస్థలంపై వివాదం!

-3,300 గజాల స్థలాన్ని కాపాడాలి..!!

-వచ్చే నెలలో భారీ నిరసన: ఆకుల సతీష్..!!

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 27:



విద్యార్థుల క్రీడా అవసరాలకు కీలకమైన ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థలాన్ని పరిరక్షించాలని జేఏసీ నాయకుడు ఆకుల సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలకు చెందిన సుమారు 3,300 చదరపు గజాల స్థలంపై నెలకొన్న వివాదాన్ని పరిష్కరించి, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల ఆటస్థల పరిరక్షణ కోసం వచ్చే నెలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, జేఏసీ నాయకులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సుమారు 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం దాదాపు 700 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న పాఠశాలకు సంబంధించిన ఆటస్థలం విషయంలో వివాదం తలెత్తడం ఆందోళన కలిగిస్తోందని ఆకుల సతీష్ పేర్కొన్నారు. సర్వే నంబర్లు 164, 181 పరిధిలో పాఠశాల, ఆటస్థలానికి సంబంధించిన భూమి వివరాలను ప్రభుత్వ రికార్డులతో సరిపోల్చి స్పష్టత ఇవ్వాలని కోరారు.

రికార్డుల ఆధారంగా స్థలాన్ని గుర్తించాలి

గత ఏప్రిల్ నుంచి కొందరు వ్యక్తులు పాఠశాల స్థలంపై హక్కులు కోరుతూ ప్రయత్నాలు చేస్తున్నారని జేఏసీ నాయకులు ఆరోపించారు. గతంలో ఈ అంశంపై నిరసన చేపట్టడంతో పాటు, హైడ్రా సహకారంతో పాఠశాల స్థల పరిరక్షణకు కృషి చేసినట్లు తెలిపారు. తాజాగా సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద దరఖాస్తులు చేసుకున్న నేపథ్యంలో పాఠశాల స్థలం, ఆటస్థలానికి సంబంధించి మళ్లీ వివాదం తలెత్తడంపై ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలకు సంబంధించిన భూమి హద్దులు, యాజమాన్య పత్రాలు, రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని ఆకుల సతీష్ కోరారు. ప్రభుత్వ రికార్డుల ఆధారంగా స్థలాన్ని గుర్తించి, అవసరమైన అధికారిక ప్రక్రియ పూర్తి చేసి, ఆక్రమణలకు అవకాశం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విచారణలో అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా చర్యలు తీసుకోవాలి

ఆటస్థలం విద్యార్థుల శారీరక వికాసానికి, క్రీడా ప్రతిభను పెంపొందించుకోవడానికి ఎంతో అవసరమని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. పాఠశాల స్థలంపై నెలకొన్న వివాదాన్ని అధికారులు తక్షణమే పరిష్కరించి, విద్యార్థులకు ఆటస్థలం అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ప్రగతి నగర్ ఫౌండర్స్‌గా చెప్పుకునే పెద్దలు సైతం ఈ అంశంపై స్పందించి, పాఠశాల స్థల పరిరక్షణకు సహకరించాలని ఆకుల సతీష్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కలిసి చర్చించిన అనంతరం ఆయన డిమాండ్లు చేశారు. విద్యార్థుల ఆటస్థలాన్ని కాపాడే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని, వచ్చే నెలలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, మాధవులు, మాధవ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రావుల రామయ్య మృతి పట్ల తాటి కృష్ణ సంతాపం

-బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించిన బీఆర్ఎస్ నాయకులు

మంగపేట, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):



ములుగు జిల్లా మంగపేట మండలం బోర్ నర్సాపురం గ్రామానికి చెందిన రావుల రామయ్య మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాటి కృష్ణ, జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుడు రావుల రామయ్య తనయుడు రావుల రమేష్ కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. అనంతరం రామయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా తాటి కృష్ణ మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఒకరికొకరు అండగా నిలవాలని సూచించారు. బాధిత కుటుంబానికి తమ వంతు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు ఎండీ అయూబ్, ఎర్రంశెట్టి రామకృష్ణ, మద్దిరాల నరసింహమూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రావుల రమణయ్య, మాజీ ఎంపీటీసీ మూగల రమేష్, సుంకోజు ప్రశాంత్, రామటంకి మాణిక్యం, దుర్గం ఏకాంతరావు, బిల్వాటి భాస్కర్, మూగల రాము, దుర్గం యాదగిరి, గాంధర్ల నరసింహారావు, జూడి కృష్ణ, గాదె శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో జప్తు చేసిన వాహనాల బహిరంగ వేలం

-ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎన్. రజిత

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జప్తు చేయబడిన (7) వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎన్. రజిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాలు 46(2) ఎ.పా. ఎక్సైజ్ చట్టం, 1968 / 13(2) సెక్షన్ ఎ.పా. ప్రొహిబిషన్ యాక్ట్, 1995 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జప్తు చేయబడ్డాయని ఆమె పేర్కొన్నారు. ఆబ్కారీ డిప్యూటీ కమిషనర్, కరీంనగర్ డివిజన్ ఉత్తర్వుల సంఖ్య జతీ.చీశీ. 198/2026 /P&Ex/A6, తేది: 22.09.2026 – 16.10.2026 ఆదేశాల అనుసారం అక్టోబర్ 29వ తేదీన ఉదయం 11:00 గంటలకు బండారి కుంటలోని ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ స్టేషన్, పెద్దపల్లి వద్ద బహిరంగ వేలం నిర్వహించబడుతుందని, ?ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబర్ 29, 2026వ తేదీన ఉదయం 9:00 గంటల నుండి 10:00 గంటల వరకు ధరావత్తు సొమ్మును డిపాజిట్ చేసి, రసీదు తీసుకోవాలని, బహిరంగ వేలం ప్రక్రియ ఉదయం 11:00 గంటలకు నిర్వహించబడుతుందని, మరిన్ని వివరాల కోసం కార్యాలయ పని వేళల్లో పెద్దపల్లిలోని మద్య నిషేధ (ఆబ్కారీ) ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించవచ్చని ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గండు రామకృష్ణ

ఆత్మకూరు, దామెర: అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):






వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా దామెర మండలం దుర్గంపేట, దమ్మన్నపేట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గండు రామ కృష్ణ (రాము) మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. నిరుద్యోగులు, రైతులు, పెన్షనర్లు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పాండవుల భిక్షపతి పిఎసిఎస్ డైరెక్టర్ దుబాసి అనిల్, గండు దివాకర్ ,గండు నటరాజ్ ,దాసి శ్రవణ్ ,బండి రాజు, మోతే రాజకుమార్, క్లస్టర్ ఇచ్చార్జ్ ఫైండ్ల శ్రీనివాస్ ,జన్ను మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు, మద్దతు ధర విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పనిచేస్తున్నాము









-సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఒప్పించి పది రోజులు ఎస్సారెస్పీ నీరు ఇప్పించి పంటలు కాపాడాను.

-దళారుల పట్ల రైతులు జాగ్రత్తవహించాలి..

-రైతులకు అండగా మీ విజ్ఞన్న..

-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, తుర్కలమద్దికుంట గ్రామాల్లో పీ ఏ సీ ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతిని ధులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... వర్షాకాలం పంటల విషయంలో వర్షాకాలం పంటల విషయంలో సింగిల్ విండో మరియు ఐకేపీ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వడ్లను దళారులు కొని మళ్లీ అదే దళారులు వడ్ల ధర రేటు తగ్గించే ప్రయత్నం చేసి రైతులను ఇబ్బంది పెడుతున్నారనే విషయంతోనే స్పందించి పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని కొనుగోలు కేంద్రాలను త్వరగా మన నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు ఐకెపి, సింగిల్ విండో సొసైటీల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. రైతుకు బయట అధిక ధర వస్తే అక్కడ కూడా అమ్ముకోవచ్చని అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో కూడా అమ్ముకోవచ్చని ఇది రైతు ఇష్టమని ప్రభుత్వ విజయరమణ రావు అన్నారు. కొనుగోలు కేంద్రాలలో వడ్లు అమ్ముకున్న రైతుకు క్వింటాలకు 2,462 రూపాయల మద్దతు ధరతో వడ్లు అమ్ముకున్న 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అందిస్తుందని అన్నారు. బోనస్ తో కలుపుకొని రైతుకు క్వింటాలుకు రూ. 2962 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ రైతులు గుంట కూడా పంట పొలం ఎండ కుండ సీఎం రేవంత్ రెడ్డిఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో పంటలకు నీరు అందించాను అన్నారు. తూకం విషయంలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న ఇన్చార్జులు రైతులను ఇబ్బంది పెడితే తొలగించడం జరుగుతుంది అన్నారు. తుఫాను ప్రభావం ఉందని రైతులు పంటలు కోసిన తర్వాత పంటలు తడవకుండా పాలిథిన్ కవర్లు కప్పుకోవాలని సూచించారు. సూపర్ ఎల్ నీఓ ప్రభావం ఉన్న కారణంగా రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని, వ్యవసాయ బావిలో నీరు ఉంటే ఒక ఎకరంకు వరి పారే నీటిని రెండున్నర ఎకరాల మొక్కకు ఉపయోగించుకోవచ్చని, రైతులు ఎలాంటి పంట నష్టపోకు ండా వేసవికాలంలో ఆరుతడి పంటలు వేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, సింగిల్ విండో చేర్మెన్ డి సీ ఓ సింగల్ విండో సీ ఓ లు పెద్దపల్లి, మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్లు, ఉపసర్ప ంచ్లు ప్రజాప్రతినిధులు, రైతు లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

మొగిలిపాకలో ఎల్‌నినోపై అవగాహన.. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



వలిగొండ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 27 :

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం వల్ల కలిగే అనర్థాలు, ప్రజలు ఎదుర్కొనే పరిస్థితులపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మామిడి సత్తిరెడ్డి పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన

-కౌన్సిలర్ అరవ లక్ష్మి



జగిత్యాల, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల మున్సిపల్ 22 వ వార్డులోని విద్యానగర్ బట్టీవాడ శ్రీరామ థియేటర్ ఏరియా ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని మౌలిక వసతులు పారిశుధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని కౌన్సిలర్ ఆరవ లక్ష్మి-ఏసిఎస్ రాజు తెలిపారు. జగిత్యాల పట్టణంలోని 22 వ వార్డులో మంగళవారం చేపట్టిన పారిశుద్ధ్య పనులు చెత్త తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపల్ కౌన్సిలర్ అరవ లక్ష్మి స్వయంగా పర్యవేక్షించారు. వార్డులోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అరవ లక్ష్మి మాట్లాడుతూ ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని వార్డును పరిశుభ్రంగా ఉంచడమే నా ప్రధాన లక్ష్యమన్నారు. చెత్త ఎక్కడ పేరుకుపోకుండ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటానని ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను రోడ్లపై కాల్వల్లో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు. మీ వార్డు... మీ బాధ్యతగా భావించి పరిశుభ్రతకు సహకరించాలని కోరుతున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జవాన్లు లక్ష్మీనారాయణ నక్క రమేష్ మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీ ధర్మపురి అరవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నారపాక అశోక్

-జగిత్యాల జిల్లాలో బీజేపీ ఎస్సీ మోర్చా బలోపేతం పై చర్చ

జగిత్యాల, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):



ఇందూర్ (నిజామాబాద్) పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్‌ను బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు దళిత సామాజిక వర్గాన్ని బీజేపీకి మరింత చేరువ చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్ర మాలపై చర్చించారు. ప్రత్యేకంగా బీర్‌పూర్ మండలంలో పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడం గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం మండల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పలు అంశాలను ఎంపీ ధర్మపురి అరవింద్ దృష్టికి తీసుకెళ్లినట్లు నారపాక అశోక్ తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల మధ్య పని చేస్తున్న నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటామని పార్టీ బలోపేతానికి అవసరమైన మద్దతు సహకారం అందిస్తానని ఎంపీ ధర్మపురి అరవింద్ భరోసా ఇచ్చినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో జగిత్యాల జిల్లాలో ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేస్తూ దళిత వర్గాల సంక్షేమం అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగుతామని అశోక్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం

-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



సారంగాపూర్, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేట గ్రామ పంచాయతీ కార్మికుడు మేసు సుందర్ రావు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ద్వారా మంజూరైన రూ. 4.50 లక్షల బాండ్ 50 వేల చెక్కును ఆయన భార్య రత్నమ్మకు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ సంజయ్ కుమార్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుందర్ రావు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబాల కు అవసరమైన సహాయ సహకారాలు అందించేం దుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండ మౌలిక సదుపా యాలను మరింత బలోపేతం చేసేందుకు అధికా రులు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ లు ఎదుల శేఖర్ బాస మహేష్ మాజీ సర్పంచ్ మద్దెల ఆనంద్ డీఈ గంగారాం ఎంపీఓ సలీం ఏఈ శ్రీనివాస్ ఏడీఈ సింధుశర్మ లైన్‌మెన్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై బాల బాలికలకు న్యాయ అవగాహన సదస్సు



జగిత్యాల, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫోక్సు చట్టంపై బాల బాలికలపై లైంగిక నేరాల నుం చి రక్షణ చట్టం 2012 (పోక్సో చట్టం) పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు పోక్సో చట్టం లోని ముఖ్యమైన నిబంధనలు బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించడానికి తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలు బాలల హక్కులు భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. రెండవ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శ్రీమతి నిక్షిష మాట్లా డుతూ విద్యార్థినులకు "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" వ్యక్తిగత భద్రత తమకు ఎదురయ్యే అనుచిత ప్రవర్తనను భయం లేకుండా తల్లిదండ్రులు ఉపాధ్యా యులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావాల్సిన ఆవశ్యకత గురించి అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని తమను తాము మరియు ఇతర బాలలను రక్షించుకోవడం వ్యక్తిగత హద్దులను గౌరవించడం బాలలపై జరిగే వేధిం పులను ధైర్యంగా ఎదుర్కోవడం ఏదైనా అసురక్షిత పరిస్థితి ఎదురైతే నమ్మకమైన పెద్దలకు తెలియ జేయడం ప్రతి బాలికకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేయడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు. బాలల రక్షణ చట్టాలపై అవగా హన పెంపొందించడం వ్యక్తిగత భద్రతపై విద్యా ర్థినులకు చైతన్య పరచడం బాలలపై జరిగే నేరాలను నివారించడంలో విద్యా సంస్థలు మరియు సమాజం పాత్రను తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఇత ర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులు (పీఎం రహత్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వివరాల వెల్లడి

-జిల్లాలోని 30 ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు



జగిత్యాల, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకా లంలో వైద్య చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న (పీఎం రహత్) పథకంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలియజేశారు. జిల్లా పరిధిలో మొత్తం 30 ఆసుపత్రుల్లో ఈ పథకం కింద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అర్హత నిబంధనలకు అనుగుణంగా రూ.1.5 లక్షల వరకు గరిష్ఠంగా ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు వీలైనంత త్వరగా వైద్య సహాయం అందించడం అత్యంత కీలకమని ప్రమా దంలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్య చికిత్స అందేలా సహకరి ంచాలని ప్రజలకు సూచించారు. ప్రమాద బాధితు లకు సకాలంలో చికిత్స అందించడం ద్వారా ప్రాణా పాయ పరిస్థితులను నివారించవచ్చని తెలిపా రు. రో డ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయ డానికి ప్రజలు ముందుకు రావాలని ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేయవద్దని అత్యవసర పరిస్థితుల్లో 112 కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిస రిగా పాటించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు.

నూతన అంగన్వాడి కేంద్ర భవనం ప్రారంభం






జగిత్యాల అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం--2 భవనాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ చిన్నారులకు మెరుగైన వాతావరణంలో పౌష్టికా హారం ప్రాథమిక విద్య ఆరోగ్య సేవలు అందించే ందుకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభి వృద్ధికి ప్రభుత్వం ప్రాధా న్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో అత్యు త్తమ స్థల ంలో మెడికల్ కాలేజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అంతర్గాం గ్రామంలో 12 కోట్లతో తెలంగా ణ పబ్లిక్ స్కూల్ మంజూరు. జగిత్యాల అంతర్గాం లింగంపెట్ లో రైల్వే అండర్ పాస్ ల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని తెలిపారు. జగిత్యాల నియోజ కవర్గం అభివృద్ధికి సీఎం సానుకూలంగా ఉన్నారని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో అంగన్వాడి భవనాల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ నోముల రమ్య--శేఖర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి పీఏసీఎస్ చైర్మెన్ లు కొలుగూరీ దామోదర్ రావు ఎంపీడీఓ రమాదేవి తహసిల్దార్ హకీమ్ మాజీ సర్పంచులు నక్కల రవీందర్ రెడ్డి బోనగిరి నారాయణ సర్పంచులు కట్ట రాజేందర్ మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకు ందాం ఎంపీఓ రవి బాబు సీడీపీఓ జయప్రద తది తరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామకం

-చైర్మన్ గా మొహమ్మద్ హమీద్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తున్నట్లు సోమవారం రోజున ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు చైర్మన్ మహమ్మద్ హమీద్ వైస్ చైర్మన్ మేడ భాస్కర్ డైరెక్టర్లు గ్యాద శ్రీజ బిచ్చల సతీష్ భుక్య మురళి ఎర్ర వేణుగోపాల్ పెద్దవేని రాజ మల్లయ్య పుల్లూరి సంతోష్ రఘువీర ప్రసాద్ గాడిచర్ల శ్రీనివాస్ అల్లపు రాము లక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి నాగపురి రమేష్ గౌడ్ లను నియమిస్తున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్నారు నూతనంగా నియమింపబడ్డ చైర్మన్ హమీద్ తో పాటు పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ మా నియమాకానికి సహకరించిన మంత్రులు దుద్దెల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు నూతనంగా నియామకమైన పాలకవర్గానికి మండలంలోని పలువురు శుభాకాంక్షలు తెలిపారు

అధికారుల కార్యాలయం పక్కనే మంచినీటి వృథా!

-రెండు రోజులుగా రోడ్డుపై ప్రవహిస్తున్న తాగునీరు.. పట్టించుకోని అధికారులు

-ఓవైపు నీటి కోసం ప్రజల అల్లాటలు.. మరోవైపు విలువైన జల వనరుల వృథా..”

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 27:





ఓవైపు నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులతో ప్రజలు సతమతమవుతుంటే.. మరోవైపు అధికారుల కార్యాలయం పక్కనే విలువైన మంచినీరు వృథాగా పారుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కార్యాలయం సమీపంలో తాగునీరు లీకేజీ కారణంగా రోడ్డుపై ప్రవహిస్తూ వృథా అవుతోంది. స్థానికుల సమాచారం ప్రకారం దాదాపు రెండు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికా రులు స్పందించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నీటి పొదుపు మాటలకే పరిమితమా?

తాగునీటి విలువను గుర్తించి ప్రతి చుక్కనూ పొదుపు చేయాలని అధికారులు ప్రజలకు సూచిస్తుంటారు. నీటిని వృథా చేయవద్దని హెచ్చరికలు జారీ చేస్తుంటారు. అయితే, కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయం పక్కనే మంచినీరు ఇలా నిరంతరంగా వృథా అవుతుండటం అధికారుల పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. కార్యాలయానికి సమీపంలోనే ఈ పరిస్థితి కొనసాగుతుంటే సమస్యను గుర్తించి పరిష్కరించడంలో ఎందుకు జాప్యం జరుగుతోందన్నది స్థానికుల ప్రశ్న.

రెండు రోజులుగా ఇదే పరిస్థితి.. స్పందన ఏదీ?

సాధారణంగా తాగునీటి పైపులైన్లలో లీకేజీలు ఏర్పడినప్పుడు సంబంధిత సిబ్బంది వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం దాదాపు రెండు రోజులుగా నీరు రోడ్డుపైకి చేరుతూ వృథా అవుతున్నట్లు కనిపిస్తోంది. నీరు రోడ్డుపై ప్రవహించడంతో పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. సమస్యను సకాలంలో గుర్తించి అరికట్టాల్సిన యంత్రాంగం స్పందించకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

బాధ్యత ఎవరిది?

ప్రజలకు తాగునీటిని అందించడం ఎంత ముఖ్యమో, సరఫరా అవుతున్న నీరు వృథా కాకుండా చూడటం కూడా అంతే ముఖ్యం. పైపులైన్ లీకేజీని అరికట్టడం, దెబ్బతిన్న ప్రాంతంలో తక్షణ మరమ్మతులు చేపట్టడం సంబంధిత అధికారుల ప్రాథమిక బాధ్యత. కార్యాలయం సమీపంలోనే సమస్య కొనసాగుతుంటే క్షేత్ర స్థాయి పర్యవేక్షణ ఎంతవరకు జరుగుతోందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకేజీని తక్షణమే అరికట్టాలని, నీటి వృథాకు కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలకు నీటి పొదుపుపై సూచనలు ఇవ్వడమే కాకుండా, క్షేత్రస్థాయిలోనూ వాటిని అమలు చేసి చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేస్తున్నారు. ప్రజలకు నీటి పొదుపుపై సూచనలు.. కార్యాలయం పక్కనే నీటి వృథా! ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాలి.

పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

-అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి..

బీఆర్ఎస్ నేతలకు మాధవరం కృష్ణారావు, శంభీపూర్ రాజు పిలుపు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 27:





పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించడంతోపాటు, గతంలో ఓటు హక్కు వినియోగించుకున్నవారు సైతం తాజా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ దిశగా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై నిజాంపేట్‌లోని కోలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఓటరు నమోదు పురోగతి, అర్హుల గుర్తింపు, ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరంపై చర్చించారు.

ఇంటి నుంచే నమోదు కార్యక్రమం ప్రారంభించాలి

పట్టభద్రుల ఓటరు నమోదు బాధ్యతను ప్రతి నాయకుడు, కార్యకర్త వ్యక్తిగతంగా తీసుకోవాలని నేతలు సూచించారు. ముందుగా తమ కుటుంబాల్లోని పట్టభద్రులను గుర్తించి నమోదు చేయించడంతోపాటు, కాలనీలు, డివిజన్లు, పరిచయ వర్గాల్లోని అర్హుల వివరాలను సేకరించాలని కోరారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసినవారు కూడా తాజా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. నవంబర్ 6 చివరి తేదీ కావడంతో గడువులోగా ప్రక్రియ పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో చొరవ చూపాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం..

రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంపై ప్రజల్లో ఆశలు ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల పాలన, యువతకు ఇచ్చిన హామీలు, ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పట్టభద్రుల సమస్యలను ప్రస్తావిస్తూ, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని కోరారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి అభ్యర్థికి మెరుగైన మెజారిటీ సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ పనులు విస్తృతంగా చేపట్టాలి - తుమ్మల

ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక



ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత వానాకాలం పంటను అన్ని విధాలా కాపాడాలని, రాబోయే యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖల అధికారులతో ఎల్‌నినో పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా నీటి పారుదల, మిషన్ భగీరథ, వ్యవసాయం, భూగర్భ జలాలు, మార్కెటింగ్, విద్యుత్, వైద్యారోగ్య శాఖల అధికారులు తమ శాఖల ప్రస్తుత పరిస్థితులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కరువు పరిస్థితులు, మండలాల వారీగా భూగర్భ జలాలు తగ్గుతున్న తీరుపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. ఈ నెలాఖరు నాటికి, వచ్చే నెలలో భూగర్భ జలాల పరిస్థితి ఎలా ఉండబోతుందనే అంచనాలను ప్రజలకు వివరించాలని, అధికారులు ఎప్పటికప్పుడు మీడియా సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రస్తుతం రైతులు ఎంతో కష్టపడి సాగు చేస్తున్న వానాకాలం పంటను కాపాడేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెండవ పంట సాగు చేస్తే రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని, ఈ విషయాన్ని రైతులకు స్పష్టంగా వివరించాలని సూచించారు. యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని, రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఉద్యాన పంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బిందు సేద్యం ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. కిన్నెరసాని నీటిని యాసంగి పంటలకు విడుదల చేయవద్దని, అవసరమైతే మిషన్ భగీరథ త్రాగునీటి అవసరాలకు వినియోగించాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ పరిధిలోని రెగ్యులేటర్లు, షట్టర్లు, పంపిణీ వ్యవస్థలను మూసివేసి, పాలేరు వరకు ప్రధాన కాలువల్లో నీటిని నిల్వ ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలో మూడు పంప్‌హౌస్‌లను వినియోగించి సాధ్యమైనంత ఎక్కువ నీటిని నిల్వ చేయాలని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఈ ఏడాది నీటి ఆవిరి నష్టాలు, ఇంకుడు నష్టాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా సమయాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నియంత్రించాలని, పైపులైన్ల లో లీకేజీలను అరికట్టి నీరు వృథా కాకుండా చూడాలని ఆదేశించారు. వచ్చే ఏడాది జూలై వరకు త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడేలా గ్రామాల్లో పాత త్రాగునీటి సరఫరా పథకాలను పునరుద్ధరించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట వ్యక్తిగత బోర్లు, ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో త్రాగునీటి పథకాల పునరుద్ధరణకు అవసరమైన నిధులు, ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. గ్రామాల్లో పశుగ్రాసం ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఉమ్మడి జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఆర్‌పిసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ మాలిక్ నియామకం

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 27: (తెలంగాణ పత్రిక)



హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండీ.అబ్దుల్ మాలిక్ నియమితులయ్యారు. ఈ మేరకు కమిటీ రాష్ట్ర నాయకత్వం ఆయనకు అధికారిక నియామక పత్రాన్ని అందజేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎండీ.అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను నియమించిన రాష్ట్ర కమిటీ బాధ్యులకు,జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో అణగారిన వర్గాలు,నిస్సహాయులు, బాధితుల హక్కుల పరిరక్షణ కోసం కమిటీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడతానని స్పష్టం చేశారు.జిల్లాలో ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరంగా అండగా నిలుస్తామని తెలిపారు.సామాజిక న్యాయం,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జిల్లావ్యాప్తంగా కమిటీని మరింత పటిష్టం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.విద్యావంతుడు, యువకుడు అయిన ఎండీ.అబ్దుల్ మాలిక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం పట్ల స్థానిక మేధావులు, యువజన సంఘాల ప్రతినిధులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు,మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

దరఖాస్తులకే పరిమితమైన కుట్టు మిషన్ల పథకం

- మహిళల్లో అసంతృప్తి

ఇల్లంతకుంట, అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించినా, పంపిణీ మాత్రం ఇంతవరకు ప్రారంభించలేదు.దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా కుట్టు మిషన్లు అందకపోవడంతో లబ్ధిదారులైన మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ హామీ కేవలం కాగితాలకే పరిమితమైందని, ఉపాధి కల్పిస్తామన్న మాట నీటి మూటగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే కుట్టు మిషన్ల పంపిణీ చేపట్టాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

మృతుడి కుటుంబానికి జీఎంఆర్ ఆర్థిక భరోసా

-అంత్యక్రియలకు రూ. 5 వేల సాయం



మెదక్ జిల్లా,పెద్ద శంకరంపేట, తెలంగాణ పత్రిక తేదీ 27/10/2026

చేపలు పట్టడానికి వెళ్లి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎంగం దుర్గయ్య (41) కుటుంబానికి జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గుట్టపు మచ్చేందర్ (జీఎంఆర్) ఆర్థిక భరోసా కల్పించారు. చౌదరి చెరువు వాగు వద్ద కరెంటు వైరుతో చేపలు పడుతూ దుర్గయ్య ప్రాణాలు కోల్పోయిన విషయం తెలుసుకున్న ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొడుకును కోల్పోయి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న దుర్గయ్య తల్లి పోచమ్మను ఓదార్చారు. అనంతరం దుర్గయ్య అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతు బాధ్యతగా రూ. 5,000 తక్షణ ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, శివ శంకర్, రాజు గౌడ్, నారాయణ, పెంటయ్య, కేషయ్య, మహేష్ గౌడ్, సాయిలు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు, భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



మెదక్ జిల్లా ,పెద్ద శంకరంపేట , తేదీ 27/10/2026..

హైదరాబాద్‌లోని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు నివాసంలో, మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో పెద్దశంకరంపేట మండలంలోని కోళ్లపల్లి, గొట్టిముక్కల గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కోళ్లపల్లి మాజీ ఎంపీటీసీ తనయుడు హట్కారి గణేష్‌రావు పటేల్, చాకలి నరేష్, గొట్టిముక్కలకు చెందిన తోట యాదగిరి, పెరుమాండ్ల నర్సింలుతో పాటు పలువురు గులాబీ కండువాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు సురేష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు దత్తు, దామోదర్, చంద్రకాంత్, సంగమేశ్వర్, ఆగమయ్య, ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా వెన్నెముక శస్త్రచికిత్స

-చేతులు,కాళ్లలో తిమ్మిరిని నిర్లక్ష్యం చేయొద్దు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక):-

చేతులు,కాళ్లలో తిమ్మిరి,చేతి పట్టు తగ్గడం,నడవడంలో ఇబ్బందులతో బాధపడుతున్న 36 ఏళ్ల వ్యక్తికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా వెన్నెముక శస్త్రచికిత్స నిర్వహించారు.హైదరాబాద్ జిల్లెల్‌గూడకు చెందిన బడుకల రాముకు ఎంఆర్ఐ పరీక్షలు నిర్వహించగా,మెడ వెన్నెముకలో డిస్క్ ఉబ్బడం,వెన్నుపాముపై ఒత్తిడి ఉన్నట్లు గుర్తించారు.సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. శ్రీనివాస్ బొట్ల నేతృత్వంలో సీ3 నుంచి సీ6 వరకు శస్త్రచికిత్స చేసి వెన్నుపాముపై ఒత్తిడిని తొలగించారు.అనంతరం రోగి ఆరోగ్యం మెరుగుపడటంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.చేతులు,కాళ్లలో తిమ్మిరి,నడవడంలో ఇబ్బందులు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని డా. శ్రీనివాస్ బొట్ల సూచించారు.

మల్కాపూర్ కు చెందిన తల్లి కూతుర్లు అదృశ్యం



కామారెడ్డి ,అక్టోబర్ 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల్ మల్కాపూర్ గ్రామానికి చెందిన గంగొల్ల భూమవ్వ తన కుమార్తె సరిత (30 సంవత్సరాలు), మనవరాళ్లు వైష్ణవి (8 సంవత్సరాలు), సంగిక (6 సంవత్సరాలు) తేదీ 26-10-2026 ఉదయం సుమారు 11:00 గంటలకు ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదని తెలిపింది. ఈ విషయమై ఫిర్యాదుదారు ఈరోజు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం.. రామన్నగూడలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

-రూ.43 లక్షలతో 10వ వార్డులో రహదారి నిర్మాణం

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

చేవెళ్ల మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడ 10వ వార్డులో రూ.43 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరుస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రహదారుల నిర్మాణంతో స్థానిక ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ చేవెళ్ల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల అత్యాశే సైబర్ మోసగాళ్ల ఆయుధం!

-ఉచితాలు, అధిక లాభాల ఆశ చూపే మాయమాటలకు మోసపోవద్దు

-సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

-ర్యాగింగ్ నేరం.. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

-విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్





సూర్యాపేట, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

ప్రజల అత్యాశను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ఉచితాలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయనే ఆకర్షణీయమైన ఆఫర్లను నమ్మి మోసపోవద్దని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ సూచించారు. విద్యార్థులు, యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ నరసింహ సైబర్ మోసాల నివారణ, ఆన్‌లైన్ లావాదేవీల భద్రత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు.

అధిక లాభాల ఆశతో పెట్టుబడులు పెట్టొద్దు

సైబర్ నేరగాళ్లు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని, తక్కువ పెట్టుబడితో భారీ లాభాలు పొందవచ్చని ఆశ చూపుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఉచితంగా డబ్బులు వస్తాయని చెప్పే ఆఫర్ల వెనుక మోసాలు ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు. పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థల విశ్వసనీయతను పరిశీలించాలని, గుర్తుతెలియని వ్యక్తులకు డబ్బులు పంపవద్దని సూచించారు. కష్టపడి సంపాదించిన డబ్బును ఆశపడి కోల్పోవద్దని హితవు పలికారు.

సోషల్ మీడియాలో అపరిచితులతో జాగ్రత్త

సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే వ్యక్తులం దరినీ గుడ్డిగా నమ్మకూడదని ఎస్పీ సూచించారు. కొందరు మొదట స్నేహంగా మాట్లాడుతూ నమ్మకం కలిగించి, ఆ తర్వాత ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, కుటుంబ సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలను అపరిచితులతో పంచుకోవద్దన్నారు. గుర్తుతెలియని లింకులను తెరవడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లను ఇతరులకు చెప్పడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం క్రమశిక్షణతో కష్టపడాలని ఎస్పీ సూచించారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని, తల్లిదండ్రుల ఆశయాలను, గురువుల ఆకాంక్షలను నెరవేర్చేలా విద్యలో రాణించాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా, ఇంటర్నెట్‌ను విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఉపయోగించుకోవాలని అన్నారు. విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు.

డ్రగ్స్, బెట్టింగ్, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్పీ హెచ్చరించారు. మత్తు పదార్థాల అక్రమ వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు, ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. బెట్టింగ్‌లు, జూదాలకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యాసంస్థల్లో విద్యార్థులు పరస్పరం గౌరవించుకుంటూ స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలని అన్నారు. ర్యాగింగ్ చేయడం నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వాహనాలను అతివేగంగా నడపకుండా, ప్రయాణ సమయంలో రహదారి భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.

సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన, అప్రమత్తత ఎంతో అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థులు తాము తెలుసుకున్న భద్రతా అంశాలను కుటుంబ సభ్యులు, స్నేహితులకు వివరించి వారిని కూడా సైబర్ మోసాల నుంచి అప్రమత్తం చేయాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్‌స్పెక్టర్లు వెంకటయ్య, శివకుమార్, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సందీప్, పోలీసు సిబ్బంది, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

-అమరవీరుల త్యాగాలకు గౌరవంగా చట్టపరిధిలో నడుచుకోవాలి: ఎస్పీ నరసింహ ఐపీఎస్

-సూర్యాపేటలో పోలీసు అమరవీరుల సంస్మరణ బైక్ ర్యాలీ

-ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న పట్టణ ప్రజలు, యువత





సూర్యాపేట , అక్టోబరు 27, తెలంగాణ పత్రిక:

పోలీసు అమరవీరులు ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఖమ్మం చౌరస్తా వద్ద బైక్ ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి పీఎస్ఆర్ సెంటర్, కల్నల్ సంతోష్‌బాబు చౌరస్తా, కోర్టు చౌరస్తా మీదుగా ఎస్పీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పౌరులు, యువత ఉత్సాహంగా పాల్గొని పోలీసు అమరవీరులకు సంఘీభావం తెలిపారు.

అమరవీరులకు ఘన నివాళి

ఎస్పీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది, పట్టణ పౌరులు కలిసి “జై జవాన్.. జై కిసాన్.. జై పోలీస్” అంటూ నినాదాలు చేశారు. పోలీసు అమరవీరుల ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. దేశం కోసం, ప్రజల భద్రత కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం పోరాడిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన గౌరవం ఇవ్వాలంటే ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ, చట్టపరిధిలో నడుచుకోవాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, పోలీసు అమరవీరుల స్ఫూర్తితో పోలీసులు నిరంతరం ప్రజలకు సేవలందిస్తారని తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో ప్రజలు, యువత భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు, యువత పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు మార్వాడి సమాజం దీపావళి కానుక

-పండుగ వేళ దుస్తుల పంపిణీ.. సేవలకు గుర్తింపుగా సత్కారం

-కార్మికుల సేవలు వెలకట్టలేనివి ఏసీపీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

పండుగల ఆనందాన్ని అందరితో పంచుకోవాలనే లక్ష్యంతో రాజస్థాన్ మార్వాడి సమాజం పారిశుద్ధ్య కార్మికులకు అండగా నిలిచింది. దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, ఏసీపీ లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ సీతారాం హాజరై కార్మికులకు దుస్తులు అందజేశారు.

పట్టణ పరిశుభ్రతలో కార్మికుల పాత్ర కీలకం

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. ఎండ, వాన, చలి వంటి ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వారు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి సేవలను గుర్తించి సమాజంలోని ప్రతి ఒక్కరూ తగిన గౌరవం ఇవ్వాలని పేర్కొన్నారు.

సేవాభావాన్ని గౌరవించడం అభినందనీయం

ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, దీపావళి పండుగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేసే కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

పండుగ సంతోషాన్ని పంచుకోవడమే లక్ష్యం

దసరా, దీపావళి పండుగల సంతోషాన్ని పారిశుద్ధ్య కార్మికులు, వారి కుటుంబాలతో పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రాజస్థాన్ మార్వాడి సమాజ ప్రతినిధులు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి తమ వంతు సహకారం అందించేందుకు ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సి. పెంటయ్య, రాజు నాయక్, అశోక్, పి. గోపాల్, మనీష్, మార్వాడి సమాజ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

నాలుగు ఎకరాలు .. నాలుగు రకాల పంటలు

-మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా సాగు
-సంప్రదాయ వరి సాగును వదిలి లాభాలను ఇచ్చే పంటల వైపు రైతు ముందుకు
-బోయినపల్లి మండలం రామన్నపేటలో రైతును అభినందించిన
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:

బోయిన్పల్లి మండలంలోని రామన్నపేట గ్రామంలో సంప్రదాయంగా వరిని సాగు చేస్తున్న ఆ రైతు దానిని వదిలి కూరగాయల సాగు వైపు ముందుకు వెళు న్నారు. నాలుగు ఎకరాల్లో నాలుగు రకాల పంటలు సాగు చేస్తున్నారు. మార్కెట్ డిమాండ్ కు అనుగు ణంగా పంటలు సాగు చేస్తూ ఆదాయం పొందు తున్నారు. బోయినపల్లి మండలం రామన్నపేట కు చెందిన ఆదర్శ రైతు మిట్టపల్లి కమలాకర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ అభినందించారు. బోయినపల్లి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన రైతు సంప్రదాయం గా సాగు చేస్తున్న వరిని వదిలిపెట్టారు. దాని స్థాన ంలో నాలుగు ఎకరాల్లో బూడిద గుమ్మడి, కూర రాస గుమ్మడి, మిర్చి, బీరకాయ సాగు చేస్తున్నారు మల్చింగ్ విధానంలో మిర్చి, బీరకాయ కోసం డ్రిప్ ఇరిగేషన్





ద్వారా ఆయా పంటలకు నీటిని అందిస్తూ జల వనరు లను సద్వినియోగం చేస్తున్నారు. గుమ్మడి ఎకరంలో సాగు చేయగా, అన్ని ఖర్చులు పోను రూ.80 వేల ఆదాయం, ఒక ఎకరం విస్తీర్ణంలో మిర్చి వేయగా, రూ. 2 లక్షలు ఆదాయం, ఒక ఎకరం విస్తీర్ణంలో బీరకాయ సాగు చేయగా, రూ. లక్ష ఆదాయం, 20 గుంటల్లో కూర రాస గుమ్మడి సాగు చేయగా, రూ. 30 వేల ఆదాయం వచ్చిందని రైతు మిట్టపల్లి కమలాకర్ రెడ్డి చెప్పారు.

క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అభినందనలు తెలిపి..

రైతు మిట్టపల్లి కమలాకర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీ లించారు. బూడిద గుమ్మడి సాగును పరిశీలించి.. సాగు విధానం, దిగుబడి.. మార్కెట్ సౌకర్యం పై అడిగి తెలుసుకున్నారు. తాను వేములవాడ, కరీంన గర్ మార్కెట్ లో విక్రయిస్తానని, మంచి దిగుబడి ఆదాయం ఉందని రైతు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. అలాగే మల్చింగ్ విధానం, డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో బీరకాయ, మిర్చి పంట సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించి అభినందించారు. మిగతా రైతులు కూడా వరికి బదులుగా ప్రత్యామ్నా య పంటలు వేసి ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పరిశీలనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్టల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సారపాక సుందరయ్య నగర్ లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 27

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలం సారపాక సుందరయ్య నగర్ లో తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 43 వాహనాలను గుర్తించారు 46 క్వార్టర్ ల మద్యం ను సీజ్ చేయడం జరిగింది. వీటిలో బైక్‌లు, ఆటోలు ఉన్నాయి. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ గంజాయి వినియోగం, అక్రమ రవాణా వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు.అలాగే ప్రతి ఒక్కరూ బైక్ నడిపినప్పుడు హెల్మెట్ ధరించాలని పౌరులందరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో పాల్వంచ సీఐ సతీష్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందాలతో కలిపి సుమారు 50 మంది పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి మండలంలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు

-పలు గ్రామాల్లో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 27

జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గం అభివృ ద్ధిలో భాగంగా మొగుళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సుమారు రూ.2 కోట్ల నిధులతో చేపట్టను న్న వివిధ అభివృద్ధి పనులకు భూపాలపల్లి శాసనస భ్యులు గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయా లను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో గ్రామపంచాయతీ, అంగన్వాడీ, మహిళా సమైక్య భవనాల నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం మొగుళ్లపల్లి మండలంలోని కొరికిశాల గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు, బద్దంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ మరియు అంగన్వాడీ



భవనాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఇప్పలపల్లి, పర్లపల్లి గ్రామాలతో పాటు మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మహిళా సమైక్య భవనాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పెద్దకోమటిపల్లి గ్రామంలో అంగన్వాడీ, గ్రామపంచా యతీ భవనాల నిర్మాణ పనులకు, అంకుశాపూర్ గ్రామంలో మహిళా సమైక్య, అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మేదరమెట్ల గ్రామంలో గ్రామపంచాయతీ, మహిళా సమైక్య భవనాల నిర్మాణ పనులకు, ఇసిపేట గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.గ్రామీణ అభివృద్ధికి ప్రాధా న్యం ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.గ్రామపంచాయతీ భవనాలు స్థానిక పరిపాలనకు కేంద్రాలుగా నిలుస్తా యని, అంగన్వాడీ భవనాలు చిన్నారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఉపయోగపడతాయని పేర్కొ న్నారు. మహిళా సమైక్య భవనాల ద్వారా మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమం వంతంగా కొనసాగించేందుకు అవకాశం కలుగు తుందని తెలిపారు.గ్రామాల అవసరాలకు అనుగుణ ంగా అభివృద్ధి పనులను చేపడుతూ ప్రజలకు మెరు గైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మంజూరైన పనులను నాణ్యతా ప్రమాణాల తో, నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రైతు నేస్తం ఖేతి బచావో అభియాన్ పై అవగాహన సదస్సు

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 27:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలంలోని కొత్తగూడెం రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఎఫ్ పి ఓ లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పిఎసిఎస్ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థికంగా ఎదగడానికి ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సంఘాల సభ్యులు వివిధ ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, రైతు సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతులకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఖేతి బచావో అభియాన్‌లో భాగంగా పంటల మార్పిడిపై అవగాహన యాసంగి సీజన్‌లో వరి పంట సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలైన పెసర్లు, మినుములు, నువ్వులు, వేరుశనగ, ఇతర పప్పుధాన్యాలు, కూరగాయలు తదితర పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఈ అంశంపై గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని, ఈకార్యక్రమాలను డిసెంబర్ 15వ తేదీ వరకు కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలి. రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సక్రమ ంగా అందేలా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును 100శాతం పూర్తి చేయడానికి అధికా రులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో



పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రైతు సంఘా ల ప్రతినిధులు ఎల్. వీరన్న పంచాయతీ కార్యదర్శి, పి. ప్రసాద్ సర్పంచ్ కొత్తగూడెం, నూకల వేణుగోపాల్ రెడ్డి -- సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ముదిరెడ్డి నర్సిరెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు, జవహర్ నాయక్, బి. సతీష్ సీఈఓ, పీఏసీఎస్, మిర్యాలగూడ, పి. నాగయ్య సీఈఓ, పీఏసీఎస్, అలగడప, ఎం. ప్రవీణ్ రెడ్డి సీసీ, ఐకేపీ, వెంకన్న ఎఫ్‌పీఓ, ఇలాపురం, రవి ఎఫ్‌పీఓ, కిష్టాపురం, నాగిరెడ్డి చింతపల్లి, జె. మోహన్ రెడ్డి నాతాళ్లపాడు, వ్యవసాయ శాఖ అధికారులు కోనిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి ఏడీఏ మిర్యాలగూడ, మేకల రుషేంద్ర మణి మండల వ్యవసాయ అధికారి మిర్యాలగూడ, ఏఈఓలు ఎం. రమేష్ మలావత్, నల్లగంటి నాగయ్య, రూపావతి పార్వతి, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, పంటల మార్పిడి, రైతు సంఘాల ఆర్థిక బలోపేతం లక్ష్యంగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.

విద్యార్థులను, నిరుద్యోగులను నిండా ముంచిన కాంగ్రెస్

-జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లకు నామం పెట్టిన కాంగ్రెస్ - పోతు అనిల్

వేములవాడ, అక్టోబర్, 27, తెలంగాణ పత్రిక.



వేములవాడ బీఆర్ఎస్వీ నియోజక వర్గ నాయకులు పోతు అనిల్ మీడియాతో మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను, నిరుద్యోగులను నిండా ముంచిందని అన్నారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు, యువకులకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్, ఈరోజు రాష్ట్ర యువతను గాలికి వదిలేసిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయక, ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వక బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను, యువకులను తిప్పలు పెడుతున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.10,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో నియోజకవర్గం అంతా తిరుగుతూ.. నిరుద్యోగ భృతి ఇస్తాం, ఐదు లక్షల భరోసా కార్డు ఇస్తాం అని చెప్పి గెలిచారని, ఇప్పుడు పెండింగ్ రీయింబర్స్‌మెంట్, ఐదు లక్షల కార్డు గురించి యువతకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.వెంటనే రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి విడుదల చేయని పక్షంలో.. చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో విద్యార్థులతో, యువ కులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలకు దిగుతామని మీడియా ముఖంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ ఫర్వేజ్, లింగం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ కోటలో అర్చరి జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించిన సర్పంచ్ ఐరన్ నరసయ్య

-అర్చరి అధ్యక్షులు తిరుమల్ గౌడ్



కామారెడ్డి, అక్టోబర్ 27 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-19 జిల్లా స్థాయి ఆర్చరీ ఎంపిక పోటీలు నేడు దోమకొండ కోటలో మంగళవారం నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 9 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇండియన్ రౌండ్ బాలుర విభాగంలో దీక్షిత్, రామ్ చరణ్, సందీప్, నరేందర్ ఎంపికయ్యారు. ఇండియన్ రౌండ్ బాలికల విభాగంలో ఎస్తామహి, దీపిక, దివ్య రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. రికర్వ్ రౌండ్ బాలుర విభాగంలో అనుదీప్ ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అనిల్ కామినేని, దోమకొండ సర్పంచ్ ఇరేని నర్సయ్య, కామారెడ్డి ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల్ గౌడ్, కార్యదర్శి మోహన్ రెడ్డి, కోశాధికారి గంగాధర్, ఆర్చరీ కోచ్ ప్రతాప్ దాస్, పెరై నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు క్రమశిక్షణతో నిరంతరం సాధన చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు కోచ్‌లు, క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మర శ్రీనివాస్, కూర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి వైద్య చికిత్సకు సీఎం సహాయనిధి సాయం కోసం ఏలే మల్లికార్జున్‌ను కలిసిన బాధిత కుటుంబం

కామారెడ్డి, అక్టోబర్ 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లానిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఈరోజు సుల్తాన్ నగర్ గ్రామా నికి చెందిన ఓ వృద్ధురాలు వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి సాయ ం కోరుతూ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ని కలిశారు. కొన్ని రోజుల క్రితం ప్రమా దవశాత్తు కాలు జారి పడటంతో వృద్ధ రాలి చెయ్యి విరిగిపోయింది. దీంతో ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు ఆర్థిక సహాయం అవసరం కావడంతో, ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా సాయం పొందేందుకు దరఖాస్తు చేసుకునే విషయమై ఆమె ఏలే మల్లికార్జున్ ని సంప్రదించారు. వృద్ధురాలి పరిస్థితిని తెలుసుకున్న ఏలే మల్లికార్జున్ ఆమెకు సంబంధి ంచిన వైద్య, ఇతర అవసరమైన పత్రాలను పరిశీలించారు. ఈ సమస్యను జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి గారు పాల్గొన్నారు. వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధురాలికి ప్రభుత్వ సహాయం అందిం చేందుకు సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడం ఈ సందర్భంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

వేములవాడ గిరిజన గురుకుల బాలికలకు కుతాడి తిరుపతి ఉచిత మోటివేషన్ క్లాసులు

-సమయాన్ని వృథా చేయొద్దు, లక్ష్యం వైపు అడుగేయండి

-బాలికలకు కుతాడి తిరుపతి హితవు

వేములవాడ, అక్టోబర్, 27,తెలంగాణ పత్రిక.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్(ఐసీఐ) నేషనల్ కో ఆర్డినేటర్ కుతాడి తిరుపతి ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కుతాడి తిరుపతి మాట్లాడుతూ. విద్యార్థుల యొక్క ఆలోచన విధానం ఒక్కరిలో ఒక్కో రకంగా ఉంటుంది కాబట్టి వారి ఆలోచనలను సక్రమంగా వినియోగించుకుంటూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని వారు ఏ విషయాలు ఎక్కువగా ఆలోచిస్తారో అవే పనులు చేస్తారు కాబట్టి జీవితం లో గెలవడానికి ఇతరులకు ఆదర్శంగా ఉండడానికి సంబంధించిన విషయాలు ఎక్కువ తెలుసుకోవడానికి ప్రయత్నం చేయాలి అని అన్నారు. ఎప్పుడు అయితే ఒక సరి అయిన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని తమకు ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకొంటే అప్పుడు విజయానికి దగ్గర అవుతారు అని అన్నారు.విద్యార్థులు సాధించలేనిది అంటూ ఏమి ఉండదన్నారు. ప్రస్తుతం పరిస్థితులలో చాలా మంది తమకు ఉన్న సమయాన్ని వారికీ అవసరం ఉన్న దానికోసం కాకుండా వారికి ఎలాంటి సంబంధం లేని దానికోసం వేస్ట్ చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదివిన విషయాలను మరిచిపోకుండా గుర్తుంచుకోవడానికి కావలసిన టెక్నిక్ లను వివరించారు.కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు ఆరోగ్యం బాగా చూసుకోవాలన్నారు పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. బంధువులు, పెద్దలు మేచ్చుకునేలా తయారు అవ్వాలన్నారు ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభ మేడం గారితో పాటు అధ్యాపకురాళ్లు , ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కామారెడ్డిలో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం




కామారెడ్డి ,అక్టోబర్ 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాం సాగర్ చౌరస్తా లో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని, దేశ అత్యున్నత పదవిలో ఉన్న ప్రధానమంత్రి పట్ల గౌరవప్రదమైన భాషను ఉపయోగించాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయడం మానుకోవాలని, ప్రధానమంత్రి పట్ల చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజల విశ్వాసాన్ని పొందిన నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసినంత మాత్రాన ప్రజల్లో ఉన్న మోదీ గారి ఆదరణను తగ్గించలేరని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని జిల్లా బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా, పట్టణ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

ముధోల్:27అక్టోబర్(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గమైన ముధోల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ సరస్వతీ శిశుమందిర్, రభింద్ర పాఠశాల, గురుకుల పాఠశాలల విద్యార్థులకు మంగళవారం జిల్లా న్యాయ సేవల అధికార సంస్థ ఆధ్వర్యంలో సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా న్యాయ సేవల అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సీనియర్ సివిల్ జడ్జి రవీందర్ హాజరయ్యారు.సందర్భంగా పోక్సో చట్టం గురించి విద్యార్థినులకు తెలియజేశారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి క్లుప్తంగా వివరించారు. విద్యార్థినిలు పాఠశాలలో గాని బయట ప్రదేశాల్లో గాని ఏలాంటి వేధింపులు ఎదుర్కొన్న వెంటనే తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారాన్ని చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సోమేశ్ పటేల్, ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను రోజు పంపించాలి





-తల్లులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

-పిల్లలకు పోషకాహారం ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:

బోయినపల్లి అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను ప్రతిరోజు తల్లిదండ్రులు తప్పనిసరిగా పంపించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.బోయినపల్లి మండలం రామన్నపేట అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పది నిమిషాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఎత్తు బరువును పరిశీలిస్తుండగా తనిఖీ చేశారు. సామ్, మామ్ పిల్లలపై ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రంలో ఆరో వాటర్ యంత్రం పనితీరు, ఫ్యాన్లు, లైట్లు పరిశీలించారు. అంగన్వాడి కేంద్ర ఆవరణలో వివిధ రకాల కూరగాయల సాగు చేస్తుండగా సందర్శించారు.

ప్రాథమిక పాఠశాలలో తనిఖీ

అక్కడే ఉన్న ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీసి వారితో మాట్లాడారు. విద్యార్థులు అందరూ తప్పనిసరిగా పాఠశాలకు వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలకు అన్నప్రాసన చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.ప్రతి మంగళవారం పది నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ, వసతుల పెంపు తదితర అంశాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. ప్రతి రోజూ తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని, దీంతో వారి బంగారు భవితకు బాటలు పడతాయని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు.

తల్లులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

దేశంలో దాదాపు 50 శాతం మంది మహిళలు రక్త హీనతతో బాధపడుతున్నారని, రక్త హీనతతో ఉన్న మహిళలు ప్రతి ఆరు నెలల ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేకత పెట్టారని తెలిపారు.

వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రం

ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. అలాగే కరీంనగర్ లో ఎన్ ఆర్ సీ కేంద్రంలో సేవలు అందిస్తారని, ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు.


ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలన


గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. అక్కేనపల్లి కావ్య ఇందిరమ్మ ఇంటిని నిర్మాణాన్ని పరిశీలించి.. పురోగతిపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శరత్ బాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సర్పంచ్ కవిత తదితరులు పాల్గొన్నారు.





రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి





-పెండింగ్ రోడ్డు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

-వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రతా కమిటీ సమావేశం

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న రహదారులు మరమ్మతు పనులను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత శాఖల అధికారులతో రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలు, పెండింగ్ పనుల పురోగతిపై చర్చించారు. జిల్లా కేంద్రంలోని రగుడు జంక్షన్, నాంపల్లి జంక్షన్ వద్ద రోడ్డు మరమ్మతులు చేపట్టాలని,చీర్లవంచ--వల్లంపట్ల రహదారి, వేములవాడ రెండవ బైపాస్ రోడ్డు, జిల్లాలోని పలు రహదారులకు అవసరమైన మరమ్మతు పనులను పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల సమీపంలో అవసరమైన చోట రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులను తరలించే పాఠశాల ఆటోలు, ప్రైవేట్ వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నిబంధనల ఉల్లంఘనలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రవాణా, పోలీసు, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పీఎం రహత్ పథకం ద్వారా అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో నగదు రహిత వైద్య చికిత్స అందేలా పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు వైద్య సహాయం అందించడంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన పనులకు సంబంధించి మంజూరు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని అధికారులు అదనపు కలెక్టర్కు వివరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన పనులను గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాతీయ రహదారుల ఈఈ సురేష్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఆర్టీసీ డీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా కలప తరలిస్తున్న రెండు వాహనాలు స్వాధీనం

-దమ్మపేట అటవీ పరిధిలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో అధికారుల తనిఖీలు

-మొత్తం 9 టన్నుల కలప పట్టివేత.. రూ.43,875 విలువైన అటవీ సంపద స్వాధీనం

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 27





దమ్మపేట: దమ్మపేట అటవీ పరిధిలో అక్రమంగా కలప తరలిస్తున్న రెండు వాహనాలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకుని, సంబంధిత కేసులు నమోదు చేశారు. ముస్తిబండ బీట్ పరిధిలోని గణేష్‌పాడు ప్రాంతంలో తనిఖీలు నిర్వహించిన అధికారులు, లారీలో అక్రమంగా తరలిస్తున్న 5.5 టన్నుల కలపను గుర్తించారు. దీని విలువ రూ.26,813గా అంచనా వేశారు. అదేవిధంగా, అచ్యుతాపురం బీట్ పరిధిలోని చీపురుగూడెం ప్రాంతంలో అక్రమంగా కలప తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అందులో 4.5 టన్నుల కలప ఉన్నట్లు గుర్తించి, దాని విలువ రూ.17,062గా అంచనా వేశారు. రెండు ఘటనల్లో కలిపి సుమారు 9 టన్నుల కలపను, రూ.43,875 విలువైన అటవీ సంపదను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన లారీ, ట్రాక్టర్‌లను అటవీ శాఖ కార్యాలయానికి తరలించి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. అటవీ సంపదను అక్రమంగా తరలించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై అటవీ శాఖ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని దమ్మపేట అటవీ క్షేత్రాధికారి తెలిపారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం







-రూ.42.80 కోట్లతో 71.63 కిలోమీటర్ల మేర పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం ప్రారంభం

-గిద్ద, కుప్రియాల్ గ్రామాల్లో నూతన విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు స్థల పరిశీలన

-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ మంత్రి సీతక్క

కామారెడ్డి ,అక్టోబర్ 27 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మంగళవారం రామారెడ్డి మండల పరిధిలోని పోసానిపేట, రంగంపేట గ్రామాల సరిహద్దులో ఉన్న మోషం పూర్ చౌరస్తా వద్ద హైబ్రిడ్ యాన్యుటీ విధానం (హెచ్ఏఎం) మొదటి దశ కింద రూ.42.80 కోట్ల వ్యయంతో 71.63 కిలోమీటర్ల మేర చేపట్టనున్న పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని వారు పేర్కొన్నారు. ఏడు విద్యుత్ ఉపకేంద్రాల మంజూరులో ఎమ్మెల్యే కృషి అభినందనీయం మంత్రి సీతక్క అనంతరం రామారెడ్డి మండలం గిద్ద గ్రామం, సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామాల్లో నూతన విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాలను మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మదన్ మోహన్ పరిశీలించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఏడు విద్యుత్ ఉపకేంద్రాలు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ చూపిన ప్రత్యేక చొరవ, పట్టుదల అభినందనీయమని మంత్రి సీతక్క అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుపై సానుకూలంగా ఉన్నారని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, మహిళల ఆర్థిక అభివృద్ధి, సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. గిద్ద గ్రామ ప్రజల చిరకాల స్వప్నం సాకారం గిద్ద గ్రామంలో రూ.2.88 కోట్ల వ్యయంతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేయించి, విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. విద్యుత్ ఉపకేంద్రం అందుబాటులోకి వస్తే గిద్ద గ్రామంతోపాటు పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. కుప్రియాల్ గ్రామానికి రూ.2.63 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రం సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామంలో రూ.2.63 కోట్ల వ్యయంతో నూతన విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ వెల్లడించారు. గ్రామ ప్రజల చిరకాల డిమాండ్‌ను నెరవేర్చి దిశగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణం పూర్తయితే కుప్రియాల్‌తోపాటు పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని, ముఖ్యంగా వ్యవసాయ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. కుప్రియాల్ గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రహదారులు, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొంటూ, నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి సీతక్కలకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులకు జిల్లా యంత్రాంగం సహకారం: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న కృషిని అభినందించారు. అభివృద్ధి పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, , విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుపై మార్కెట్ ఫీజు వ్యాపారులే చెల్లించాలి

-లైసెన్సులు పొందకుండా వ్యాపారం నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

-జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య

కామారెడ్డి ,అక్టోబర్ 27 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని పది వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో రైతులు తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను బహిరంగ మార్కెట్లో ఎక్కడైనా విక్రయించుకోవచ్చని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని పలు రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులు తగ్గడంతో తెలంగాణలో పండిన వ్యవసాయ ఉత్పత్తులకు ఇతర రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన కనీస మద్దతు ధరల కంటే కొన్ని వ్యవసాయ ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్లో అధిక ధరలు లభిస్తున్న నేపథ్యంలో వివిధ రాష్ట్రాల వ్యాపారులు కామారెడ్డి జిల్లాకు వచ్చి రైతుల నుంచి నేరుగా లేదా మధ్యవర్తుల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని కామారెడ్డి, భిక్కనూరు, గాంధారి, సదాశివనగర్, ఎల్లారెడ్డి, పిట్లం, బాన్సువాడ, బీర్కూర్, బిచ్కుంద, మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో జరిగే కొనుగోళ్లకు సంబంధించి నిబంధనల ప్రకారం మార్కెట్ ఫీజు చెల్లించాల్సిన బాధ్యత కొనుగోలు చేసే వ్యాపారులదేనని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తుల విలువపై ఒక శాతం మార్కెట్ ఫీజును సంబంధిత వ్యాపారులు మార్కెట్ కమిటీలకు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. రైతుల నుంచి మార్కెట్ ఫీజు వసూలు చేయరు మార్కెట్ ఫీజు చెల్లింపు విషయంలో కొందరు మధ్యవర్తులు, దళారులు రైతులకు తప్పుడు సమాచారం అందిస్తూ అపోహలు సృష్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. కనీస మద్దతు ధర ఆధారంగానే మార్కెట్ ఫీజు చెల్లిస్తామంటూ తనిఖీ కేంద్రాలు, తనిఖీ పాయింట్ల వద్ద మార్కెటింగ్ శాఖ సిబ్బందితో వాగ్వాదానికి దిగడం సరికాదన్నారు. రైతులు ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే, మార్కెట్ ఫీజును రైతుల నుంచి వసూలు చేయరని, నిబంధనల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసే వ్యాపారులే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ విషయంపై రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని సూచించారు. లైసెన్సులు తప్పనిసరిగా పొందాలి మార్కెట్ కమిటీల నుంచి అవసరమైన లైసెన్సులు పొందకుండా వ్యాపారం నిర్వహిస్తున్న మధ్యవర్తులు, దళారులు తప్పనిసరిగా మార్కెటింగ్ శాఖ లేదా సంబంధిత మార్కెట్ కమిటీల ద్వారా లైసెన్సులు



పొంది నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య సూచించారు. నిబంధనలు పాటించకుండా, అవసరమైన లైసెన్సులు లేకుండా వ్యాపారం కొనసాగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు దళారులు, మధ్యవర్తులు చెప్పే అవాస్తవ సమాచారాన్ని నమ్మకుండా, మార్కెట్ ఫీజు చెల్లింపు విషయంలో వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు. వ్యవసాయ మార్కెట్లలో పారదర్శకమైన వ్యాపార లావాదేవీలు జరిగేలా మార్కెటింగ్ శాఖకు సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నిక

-నల్లగొండ జిల్లాకు చెందిన కాటేపల్లి రవీందర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవ ఎన్నిక

మాడుగులపల్లి /నల్గొండ అక్టోబర్ 26:(తెలంగాణ పత్రిక):-



నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం కన్నెకల్ గ్రామానికి చెందిన కాటేపల్లి రవీందర్ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రం లోని అన్ని జిల్లాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాటేపల్లి రవీందర్ రాష్ట్ర అధ్యక్షుడిగా సాదుల శ్రీకాంత్, రాష్ట్ర సెక్రటరీగా సత్తు వెంకన్న, గౌరవ అధ్యక్షుడిగా వెంకటేష్ ఇంద్రవల్లి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు వెంకటేష్, ఇంద్రవల్లి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 50వేల మంది ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటేపల్లి రవీందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగులను మానసికంగా ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నల్లగొండ జిల్లా వ్యక్తికి రాష్ట్ర పదవి రావడంతో జిల్లా ఉద్యోగులు మాడుగులపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి కె అశోక్ రెడ్డి.



కరీంనగర్ అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి కె అశోక్ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో సోమవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ వృత్యంత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు ఆయనకు మార్చ్ ఫాస్ట్ తో గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అశోక రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు వారి వారి క్రీడా శిక్షణలలో వస్తున్న మార్పులను తెలుసుకోవాలన్నారు వ్యాయామ ఉపాధ్యాయులు మాస్ డ్రిల్, డంబుల్స్, డ్రం బీటింగ్, తదితర అంశాలలో పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలని సూచించారు. జిల్లా ఎస్జిఎఫ్ కార్యదర్శి, శిక్షణ కార్యక్రమం సమన్వయకర్త ఎల్ బన్సీలాల్ మాట్లాడుతూ ఈ శిక్షణలో వ్యాయామ ఉపాధ్యాయులు ఫస్ట్ ఎయిడ్, డ్రగ్స్ అవేర్నెస్, యోగ, సెల్ఫ్ డిఫెన్స్, తదితర అంశాలలో శిక్షణను పొందుతున్నారన్నారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమం బుధవారం ముగియనుందనీ, జిల్లాలోని దాదాపు 120 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు బాబు శ్రీనివాస్ గౌడ్, అంతటి శంకరయ్య, కార్యదర్శులు ఆడెపు శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, డిఆర్పీలు బత్తిని జ్యోతి, కట్ట సంతోష్, రమేష్, కనకం సమ్మయ్య,, సిహెచ్ శ్రీనివాస్ లతోపాటు సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

-మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్



రాయికల్ మండల అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక):

అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడుతుందని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంప్రదాయ రేషన్ కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. వీటి ద్వారా రేషన్ లబ్ధిదారుల వివరాలను సులభంగా గుర్తించడంతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంపొందించేందుకు అవకాశం ఉందన్నారు.అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసిల్దార్ నాగార్జున,వైస్ చైర్మన్ తురగ సౌజన్య,ఆర్ ఐ పద్మయ్య,జిపిఓలు దాస్ కుమార్,రాజేందర్,కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, రేషన్ షాప్ డీలర్లు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

వియత్నాం సందర్శించిన ఉపాధ్యాయినిలను అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ ద్వారా ఎడ్యుకేషనల్ టూర్ ఈనెల 11 నుండి 17 వరకు కి వియత్నం వెళ్లి వచ్చిన ఉపాధ్యాయల ను జగిత్యాల పట్టణంలో గవర్నమెంట్ ఓల్డ్ హై స్కూల్ లో పనిచేస్తున్న గంప విద్యా దేవి,ఎంపీపీ ఎస్ ఇంద్రానగర్ మెట్ పెల్లి లో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు వేముల శ్రీలతల ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వియత్నం లో విద్యా సంస్థల సందర్శన ద్వారా తెలుసుకున్న విషయాలను మన జిల్లా లో కూడా అమలు చేయాలని,తద్వారా విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అవకాశం ఉంటుందని ఆన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి,పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని పెల్లి ఆనంద్ రావు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

-విద్యార్థులకు మండల ప్రత్యేక అధికారి శివరంజని సూచన



నంగునూరు, అక్టోబరు 27(తెలంగాణ పత్రిక):

విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల ప్రత్యేక అధికారి శివరంజని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. మంగళవారం నంగునూరులో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తో కలిసి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన రెండో భాగం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరంజని మాట్లాడుతూ, విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ విజయాలతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు







-బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

-మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ ఆందోళన దిష్టిబొమ్మ దహనం

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసినట్లు పేర్కొన్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసి, కాంగ్రెస్ పార్టీ వైఖరికి వ్యతిరేకంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అధ్యక్షత వహించారు.ప్రధానిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సరికాదు రెడ్డబోయిన గోపి ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, బీహార్ లోని పాట్నాలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని అన్నారు. దేశ ప్రధానమంత్రి పట్ల రాజకీయ నాయకులు గౌరవప్రదమైన భాషను ఉపయోగించాలని, రాజకీయ విమర్శలు విధానాలు, పాలన, ప్రజా సమస్యలకే పరిమితం కావాలని పేర్కొన్నారు. ప్రధానమంత్రి కుటుంబ సభ్యులను ఉద్దేశించి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని వారు అన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నప్పటికీ, వ్యక్తిగత దూషణలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు.ఎన్నికల్లో గెలుపోటములు ప్రజాస్వామ్యంలో సహజమని, ప్రజల తీర్పును గౌరవిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని గోపి సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , వారి కుటుంబ సభ్యులపై వ్యక్తిగతంగా లేదా అభ్యంతరకరంగా వ్యాఖ్యలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించడం జరిగింది .

బీజేపీ నాయకులు, కార్యకర్తల భారీ పాల్గొనడం

ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మట్టా వెంకటేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉడుగుల యాదగిరి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్ నాయక్, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే గంభీరావు పేట మండల అధ్యక్షుడు కోడ రమేష్, వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి, కోనరావుపేట మండల అధ్యక్షుడు మీరాల్కర్ బాలాజీ, చందుర్తి మండల అధ్యక్షుడు మోకిల విజయేందర్, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్, రుద్రంగి మండల అధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు బీజేపీ జిల్లా పదాధికారులు, వివిధ మోర్చాల జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, యువమోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సర్వసభ్య సమావేశానికి అధికారుల డుమ్మా!

-నంగునూరులో పలు శాఖల అధికారుల గైర్హాజరు

-ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రశ్నలు

-ఎల్ నినో ప్రభావంపై రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలి

-ఏఎంసీ చైర్మన్ యాదగిరి

నంగునూరు, అక్టోబరు 27(తెలంగాణ పత్రిక):

మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కావాల్సిన సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తే సమస్యలకు సమాధానాలు ఇవ్వాల్సిన అధికారులే సమావేశానికి రాకపోవడంతో సమీక్ష లక్ష్యం ప్రశ్నార్థకంగా మారింది. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళ వారం ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ పరిస్థితి కనిపించింది. మండల ప్రత్యేక అధికారి శివరాణి సమావేశానికి హాజరయ్యారు.

పలు శాఖల అధికారులు గైర్హాజరు

వ్యవసాయ, రెవెన్యూ, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, విద్యుత్, మిషన్ భగీరథ, నీటిపారుదల, ఐకేపీ, ఉపాధి హామీ, ఆర్‌అండ్‌బీ, గృహ నిర్మాణ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆర్టీసీ, అటవీ, ఉద్యానవన, ఎక్సైజ్, మత్స్య, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు హాజరుకాలేదు. వివిధ శాఖల పరిధిలోని సమస్యలు, పెండింగ్ పనులు, ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర సమాచారం అందించాల్సిన అధికారులు గైర్హాజరు కావడం చర్చనీయాంశం అయింది.

ప్రజా సమస్యలపై చర్యలేవీ?

గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, సాగునీరు, విద్య, వైద్యం, గృహ నిర్మాణాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించడం సమావేశాల ప్రధాన ఉద్దేశం. గత సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కార పురోగతి, పెండింగ్ పనుల స్థితి, వాటి పూర్తికి నిర్ణయించిన గడువుపై సమీక్ష జరగాలి. శాఖల అధికారులు లేకపోవడంతో ఆయా అంశాలపై సమగ్ర చర్చకు అవకాశం ఎలా లభిస్తుందని పలువురు సభ్యులు వాపోయారు. అధికారులు నిర్ణీత సమయానికి సమావేశాలకు హాజరై తమ శాఖల వివరాలను వెల్లడించాలి. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలి. గైర్హాజరైన అధికారుల నుంచి వివరణ తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు.





ఎల్ నినో పై రైతులకు అవగాహన కల్పించాలి

సమావేశంలో నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో వ్యవసాయ రంగానికి ఎదురయ్యే ముప్పును వివరించడం ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగు, నీటి వినియోగం, వ్యవసాయ నిర్వహణపై రైతులకు శాస్త్రీయ సూచనలు అందించాలని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులపై ముందస్తు సమాచారం అందితే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీలు, సర్పంచులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అభివృద్ధి సమావేశాలు ఆచరణలో ఫలించాలి

సర్వసభ్య సమావేశాలు కేవలం హాజరు నమోదు, చర్చలకే పరిమితం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి దోహద పడాలని సభ్యులు కోరారు. ప్రతి శాఖ అధికారి హాజరై సమస్యలపై స్పష్టత ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారానికి గడువు నిర్ణయించి, తదుపరి సమావేశంలో పురోగతిని సమీక్షించాలని చెప్పారు. అప్పుడే సమావేశాల నిర్వహణకు సార్థకత చేకూరుతుందన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.


గ్రామీణాభివృద్ధికి ఉపాధి హామీ పనులు దోహదపడాలి

-నీటి సంరక్షణ, మట్టి రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలి

-అధికారులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచన

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా ఎక్కువ పనిదినాలు కల్పిస్తూ, గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడే పనులను చేపట్టాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధికారులకు సూచించారు. కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఫరూఖ్‌నగర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఉపాధి హామీ ఏపీవోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



నీటి వనరుల పరిరక్షణకు చర్యలు

వర్షపు నీటిని సంరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం వంటి పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే ఐదు నుంచి ఆరు నెలల పాటు గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత

గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం చేసేందుకు మట్టి రహదారుల నిర్మాణ పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని, పనుల్లో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్లు శ్రీనివాస్, జీవన్‌సింగ్, ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దయానంద్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఉపాధి హామీ ఏపీవోలు పాల్గొన్నారు.

ఘనంగా ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

-జిల్లా స్థాయిలో మంగపేట మండలానికి కీలక పదవులు

-జిల్లా ఉపాధ్యక్షుడిగా అక్కపెల్లి రాజేష్, ఆర్గనైజర్‌గా పూజారి శ్రీనివాస్

మంగపేట, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన పాలకవర్గం మంగళవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించింది. ఇటీవల జరిగిన జిల్లా సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా మంగపేట మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్లకు జిల్లా స్థాయిలో కీలక పదవులు



దక్కాయి. మంగపేట మండలానికి చెందిన అక్కపెల్లి రాజేష్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, పూజారి శ్రీనివాస్ జిల్లా ఆర్గనైజర్‌గా బాధ్యతలు స్వీకరించారు.మంగపేట మండల నాయకులకు జిల్లా స్థాయిలో పదవులు కల్పించినందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘం అధ్యక్షుడు గాదె లింగమూర్తికి మంగపేట మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్లకొండ ప్రవీణ్ కుమార్‌తో పాటు సంఘం కార్యవర్గ సభ్యులు, నాయకులు, సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అక్కపెల్లి రాజేష్, పూజారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. వృత్తిపరంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తామని, సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సభ్యుల సంక్షేమానికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో పదవులు పొందిన అక్కపెల్లి రాజేష్, పూజారి శ్రీనివాస్‌లను మంగపేట మండల ఫోటోగ్రాఫర్లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రక్షణ సేన ఎమ్మెల్సీ బరిలో శ్రీకాంత్ గౌడ్ దూకుడు మరియు కవిత నాయకత్వంపై విశ్వాసం

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

తెలంగాణ రక్షణ సేన తొలి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ క్షేత్రస్థాయిలో విపరీతమైన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ రాజకీయంలో కాక పుట్టిస్తున్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో ప్రతి గ్రాడ్యుయేట్‌ను కలవడమే లక్ష్యంగా ఆయన చేపట్టిన ప్రచారం ఊహించని రీతిలో ఊపందుకుంది. కాకతీయ యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి పొందిన విద్యాధికుడు మరియు మొదటి నుంచి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న పోరాట యోధుడు కావడంతో గ్రాడ్యుయేట్లు ఉద్యోగులు యువత ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా ధైర్యంగా నిలబడి గ్రాడ్యుయేట్ల సమస్యలపై స్వరం విప్పుతున్న



శ్రీకాంత్ గౌడ్ ప్రచార సరళి క్షేత్రస్థాయిలో అద్భుతమైన స్పందనను రాబడుతోంది. తన ప్రచారంలో భాగంగా శ్రీకాంత్ గౌడ్ పార్టీ అధినేత్రి కవిత నాయకత్వాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. తెలంగాణ సెంటిమెంట్‌ను బహుజన ఆకాంక్షలను ప్రతిబింబించే నాయకురాలు కవిత అని ఆయన వివరిస్తున్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా చట్టసభల్లో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన ధైర్యవంతురాలు కవిత అని ఆయన పేర్కొంటున్నారు. బీసీ వర్గానికి చెందిన ఒక సామాన్య ఉద్యమకారుడిని గుర్తించి ఇంత పెద్ద ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా నిలబెట్టడం ద్వారా కవిత తన చిత్తశుద్ధిని చాటుకున్నారని ఆయన భావోద్వేగంగా చెబుతున్నారు. అటు అధినేత్రి కవిత పదునైన విమర్శలు ఇటు అభ్యర్థి శ్రీకాంత్ గౌడ్ సుడిగాలి పర్యటనలు కలిసి తెలంగాణ రక్షణ సేనను ముందుకు తీసుకెళ్తున్నాయి. ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను తిప్పికొడుతూ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించి మండలిలో తమ పార్టీ గళాన్ని వినిపిస్తామని శ్రీకాంత్ గౌడ్ ధీమా వ్యక్తం చేస్తున్నారు...

బాలల భద్రతకు చట్టాలే రక్ష.. విద్యార్థులకు న్యాయ అవగాహన

-మైనర్ల డ్రైవింగ్, డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

-న్యాయమూర్తి పి. రవీందర్

ముథోల్:అక్టోబర్ 27:(తెలంగాణ పత్రిక)

విద్యార్థులు బాల్యం నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకొని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సీనియర్ సివిల్ జడ్జి పి. రవీందర్ సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సురక్షా బచ్పన్ అభియాన్‌లో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన ముథోల్‌లోని రబింద్రా ఉన్నత పాఠశాలతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, బాలల హక్కులు, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాలలపై జరిగే లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం అమలులో ఉందని వివరించారు. ఎవరైనా వేధింపులకు లేదా అనుచిత ప్రవర్తనకు



పాల్పడితే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అన్యాయం జరిగినప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులు అడిగే ఓటీపీలను ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. బాలికలు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యమివ్వాలని, ప్రమాదం ఎదురయ్యే పరిస్థితుల్లో వెంటనే పెద్దలకు సమాచారం అందించాలని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కష్టపడాలని, తమ కోసం శ్రమించే తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి వారికి గౌరవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. బాలల హక్కులను పరిరక్షించడం, వారికి సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ముథోల్ ఎస్సై బీట్ల పెర్సిస్, రబింద్రా ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమీర్ కుసురు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రబింద్రా ఉన్నత పాఠశాల యాజమాన్యం న్యాయమూర్తికి కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించింది.

ఏజీ కాలనీలో కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్





హైదరాబాదు (జూబ్లీహిల్స్ -- తెలంగాణ పత్రిక) :

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏజీ కాలనీ డివిజన్‌లో రూ.33 లక్షల వ్యయంతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీ కాలనీ డివిజన్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువ కు మరమ్మతులు

-రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు సర్పంచ్ చొరవ

మాడుగులపల్లి/,/అక్టోబర్ 27:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి నుంచి తోపుచర్ల గ్రామం వరకు ఉన్న వర్ధకాలువకు మరమ్మతులు చేపడుతూ గ్రామ సర్పంచ్ నన్నే బోయిన పార్వతమ్మ రమేష్ యాదవ్ చొరవ చూపుతున్నారు. కాలువకు మరమ్మతులు చేపట్టడం ద్వారా నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించి, రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నారు. కాలువ నిర్వహణలో భాగంగా మరమ్మతులు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలువకు అవసరమైన మరమ్మతులు పూర్తయితే సాగునీటి సరఫరా సజావుగా సాగడంతో పాటు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధితో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి సర్పంచ్ చూపుతున్న చొరవను పలువురు



అభినందిస్తున్నారు. వారి వెంట గుండ్రెడ్డి రమణారెడ్డి, గుండ్రెడ్డి నారాయణరెడ్డి, నరేందర్ రెడ్డి, నన్నే బోయిన అంజయ్య, రాచూరి రవికుమార్ ఉన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం!

-కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ ర్యాలీ

కామారెడ్డి ,అక్టోబర్ 27 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



యువతలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కామారెడ్డి నియోజకవర్గం భిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ సైకిల్ యాత్రను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ప్రారంభించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని యువతకు పిలుపునిస్తున్నారు.

కామారెడ్డి లో కాంట్రాక్ట్ ఉపాధ్యాయుడు ఆత్మహత్య

కామారెడ్డి, అక్టోబర్ 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన వీసం రాజు (42) హైకోర్టు తీర్పుతో మనస్తాపం చెంది ఉరి వేసుకుని చనిపోయాడని ప్రచారం సాగుతోంది. డీఎస్సీ 2008లో మెరిట్‌లో సెలక్ట్ అయిన రాజు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన జీవో.28 వల్ల ఉద్యోగం కోల్పోయి హైకోర్టును ఆశ్రయించాడు. ఈనెల 13న ప్రభుత్వం ఇచ్చిన జీవోను హైకోర్టు సమర్థించడంతో మెరిట్ సాధించిన తమకు ఉద్యోగాలు రాకుండా తమకంటే తక్కువ మార్కులు వచ్చిన వారికి ఉద్యోగాలు వచ్చాయని, హైకోర్టు తమకు అన్యాయం చేసిందని తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. మృతునికి భార్య అర్చన, ఇద్దరు పిల్లలు తేజస్వర్(7), నిఖిత(3) ఉన్నారు. అయితే పోలీసులకు భార్య అర్చన ఇచ్చిన ఫిర్యాదు మాత్రం ప్రచారానికి భిన్నంగా ఉంది. తన భర్త గత కొంతకాలంగా అజీర్ణం, నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నాడని, పలు ఆస్పత్రుల్లో వైద్యం చేయించినా నయం కాలేదని ఫిర్యాదులో మృతుని భార్య పేర్కొంది. ఈనెల 25న మధ్యాహ్నం 1:30 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్కు ఉరివేసుకున్నాడని, అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని, ఎవరిపైనా అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొంది. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

హైదరాబాద్, జూబ్లీహిల్స్ తెలంగాణ పత్రిక :



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మంగళవారం అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఏజీ కాలనీ డివిజన్ పరిధిలోని సంప్రదాయ 5వ వీధి, భాగ్యలక్ష్మి ఏరియా, 2వ,3వ, 4వ లేన్, తదితర ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించారు. ఇప్పటికే బస్తీ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగా మంజూరైన నిధులతో మరిన్ని ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు ప్రారంభించారు. స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఏజీ కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

-గురు రాందాస్ జీ మహారాజ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పిలుపు

హైదరాబాద్ (జూబ్లీహిల్స్ -- తెలంగాణ పత్రిక):





గురు రాందాస్ జీ మహారాజ్ 492వ జయంతి వేడుకల్లో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొన్నారు. గురు రాందాస్ జీ మహారాజ్ లాంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన గురు రాందాస్ జీ మహారాజ్ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన బోధనలు, సేవాభావాన్ని స్మరించుకున్నారు. గురు రాందాస్ జీ మహారాజ్ చూపిన సేవామార్గం, సమానత్వం, మానవతా విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తూ, మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.